PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 140, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 10 - జూలై - 2026 , వెల రూ.5/-

## అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలి

- హెచ్-1బీ వీసా దుర్వినియోగంపైద జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరిక!
- వీసా మోసాలకు పాల్పడుతున వారిపై కార్మికశాఖ దర్యాప్తు ప్రారంభించిందన వాన్స్
- ప్రతిభ కలిగిన వారికోసం హెచ్-1బీ వీసాలను రూపొందించామని వెల్లడి




హెచ్-1బీ వీసా దుర్వినియోగానికి పాల్పడుతూ, నిబంధనలను ఉల్లంఘిస్తున కంపెనీలు, వ్యక్తులపై అమెరికా ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ వ్యవహారంపై అమెరికా మిగతా 2లో

## బహ్రెయిన్, కువైట్‌లో అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు

- 80కి పైగా ఇరాన్ లక్ష్యాలపై దాడి చేశామన అమెరికా
- పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.



పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్ సైన్యం బుధవారం తెల్లవారుజామున బహ్రెయిన్, కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు దిగింది. హార్మూజ్ జలసంధిలో నౌకలపై ఇరాన్ దాడులు చేసిందంటూ అమెరికా ఆరోపించిన సంగతి తెలిసిందే. మిగతా 2లో

## ఇరాన్ నను హత్య చేయాలని చూస్తోంది

- ఇరాన్ మొదటి టార్గెట్ తానేనన ట్రంప్
- 47 ఏళ్లుగా ఇరాన్ వైఖరి మారలేదన అమెరికా అధ్యక్షుడు
- ప్రస్తుత నాయకత్వం కాస్త హేతుబద్ధంగా ఉందని వ్యాఖ్య




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్ర పనే అవకాశం ఉందని, తాను వారి ‘నంబర్-1 మిగతా 2లో

## కూటమి పాలనలో ఏపీ అంధకారం



- ప్రజాస్వామ్యాని, రాజ్యాంగాని కాలరాస్తున చంద్రబాబు ప్రభుత్వం
- రాష్ట్రంలో నడుస్తోంది ‘రూల్ ఆఫ్ లా’ కాదు చంద్రబాబు రూల్ ఆఫ్ ఫియర్
- 40 ఏళ్ల ఇండస్ట్రీ అంటూ చంద్రబాబు గొప్పలు
- రాష్ట్ర అభివృద్ధిని మాత్రం ఆమడ దూరం వెనక్కి నెట్టారు

తాడేపల్లి:ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నడుస్తోంది రాజ్యాంగబద్ధమైన ‘రూల్ ఆఫ్ లా’ కాదని.. చంద్రబాబు, లోకేష్‌లు రుద్దిన ‘రూల్ ఆఫ్ ఫియర్’ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నందమూరి లక్ష్మీ పార్వతి గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా 2లో

- వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం
- భూవివాద రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రాయలసీమలో భారీ పరిశ్రమలు, హార్టికల్చర్ హబ్‌తో అభివృద్ధికి బాటలు
- వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ‘జలధార’ కార్యక్రమం ప్రారంభం
- గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది
- గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలయ్యాయి
- నచ్చనివారిని భయపెట్టేందుకు వారి భూము గత పాలకులు 22ఏ కింద పెట్టేశారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయతాలు చేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్లచట్టాని తెచ్చారు. ప్రజల ఆస్తులి కాజేసేలా భయాందోళనలు సృష్టించారు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత జఠిలం చేసింది.

# భూ వివాద రహిత ఏపీనే లక్ష్యం

### గత పాలకుల పాపాలకు ప్రక్షాళన: సీఎం చంద్రబాబు

### బనగానపల్లెలో ‘మీ భూమి-మీ హక్కు’ కార్యక్రమం




రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి, ఆంధ్రప్రదేశ్‌ను భూవివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుల అరాచకాలు, పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయని, వారి నల్ల చట్టాలను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తునామని ఆయన అనారు. నేడు నంద్యాల జిల్లా బనగానపల్లెలో నిర్వహించిన ‘మీ భూమి- మీ హక్కు’ కార్యక్రమంలో పాల్గొన ఆయన, రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేసి ప్రజావేదిక సభలో ప్రసంగించారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక నల్ల చట్టమని, మిగతా 2లో

## దేశం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి నేతల త్యాగాలను స్మరించుకుందాం!



- దేశం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి నేతల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి, జాతీయ చైతన్యం, సేవా భావాన్ని విద్యార్థి సమాజంలో పెంపొందించాలనే లక్ష్యంతో 1949 జూలై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భవించిందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.
- ABVP ఆవిర్భావం నుంచి విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధి, జాతీయ సమైక్యత, సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థి శక్తిని దేశ నిర్మాణ శక్తిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మిగతా 2లో

## స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్‌తో పూర్తి భరోసా.. కొరియా పెట్టుబడిదారులకు లోకేశ్ హామీ

### పెట్టుబడిదారులకు ‘3ఎస్’ విధానం రక్షణ కవచం: మంత్రి లోకేశ్

- ఈవీ రంగాన్ని విస్తరించాలని కియాకు విజ్ఞప్తి
- పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలు కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతూ బిజీబిజీగా గడుపుతున్నారు.
- ఐదోరోజు పర్యటనలో భాగంగా సియోల్‌లో కియా మోటార్స్ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి సమావేశమయ్యారు.



పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలు కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఐదోరోజు పర్యటనలో భాగంగా సియోల్‌లో కియా మోటార్స్ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఈవీ, హైబ్రిడ్ వాహనాల మిగతా 2లో

## ‘ఈ కార్యక్రమం హౌస్‌ఫుల్‌గా ఉంది. ఇది ఒక బ్లాక్‌బస్టర్.



ప్రపంచ దేశాలకు మోదీ స్ఫూర్తి.. ఆస్ట్రేలియా ప్రధాని ప్రశంస
మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన భారతీయ ప్రవాసుల కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు.

ఆ దేశ ప్రధాని ఆంథోని అల్బనీస్‌తో కలిసి మెల్ బోర్ మీట్స్ మోదీ కార్యక్రమంలో పాల్గొనారు.మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన భారతీయ ప్రవాసుల కార్యక్రమంలో మిగతా 2లో

## చంద్రబాబు పాత్ర లేకుండా నాలుగు కేసుల్లో బెయిల్ వస్తుందా?”

### బాబును నమ్ముకుంటే జనసేన మునిగినట్టే

- అతని వీడియోలే అన్నీ చెబుతాయి
- యూట్యూబర్ ప్రశ్న రావణ్ అరెస్ట్ వ్యవహారంపై మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కొడాలి నాని మరోసారి స్పందించారు.
- ఈ కేసుతో వైఎస్సార్‌సీపీకి ఎలాంటి సంబంధం లేదని ఉద్ఘాటించిన ఆయన.. టీడీపీ, జనసేనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.



యూట్యూబర్ ప్రశ్న రావణ్ అరెస్ట్ వ్యవహారంపై మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కొడాలి నాని మరోసారి స్పందించారు. ఈ కేసుతో వైఎస్సార్‌సీపీకి ఎలాంటి సంబంధం లేదని ఉద్ఘాటించిన ఆయన.. మిగతా 2లో

## అక్రమ కేసులకు భయపడేది లేదు



- కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు ఎట్టపరిస్థితుల్లో భయపడేది లేదని వైఎస్సార్సీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.
- వైఎస్సార్సీపీ నేతలు అమరావతి రైతులను పరామర్శించడానికి వెళితే టీడీపీ నాయకులు తమపై దాడి చేశారని దానిపై పోలీసుల వద్దకు వెళితే కనీసం తమ ఫిర్యాదులను కూడా తీసుకోవడం లేదన్నారు.

కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు ఎట్టపరిస్థితుల్లో భయపడేది లేదని వైఎస్సార్సీపీ నేత మాజీ మంత్రి మిగతా 2లో

- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయంతో కొనుగోలు
- రానున్న సీజన్‌లో ఎల్ నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం
- రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుతో 11.53 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 95 శాతం చెల్లింపులు
- రాష్ట్రంలో రైతులకు నమ్మకం, భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తోందని ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
- స్థానిక గేట్ వే హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

## దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

### రైతులకు మరింత వేగవంతమైన సేవలే లక్ష్యం

### 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయం



స్థానిక గేట్ వే హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం సేకరణ చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మిగతా 2లో



## అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలి

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "అమెరికా ఉద్యోగాలు ప్రాథమికంగా అమెరికన్లకే దక్కాలి" అని ఆయన స్పష్టం చేశారు. వీసా మోసాలకు పాల్పడుతున్న వారిపై అమెరికా కార్మిక శాఖ ఇప్పటికే విస్తృతస్థాయిలో దర్యాప్తు ప్రారంభించిందని, విచారణ నిమిత్తం పలువురికి నోటీసులు కూడా జారీ చేసినట్లు వెల్లడించారు.ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ప్రతిభ కలిగిన శాస్త్రవేత్తలు, వైద్యులు, ఐటీ వంటి రంగాలకు చెందిన సాంకేతిక నిపుణులు అమెరికాకు వచ్చి సేవలందించేందుకు వీలుగా హెచ్-1బీ వీసాను రూపొందించామని... కానీ కొన్ని పెద్ద కంపెనీలు, కన్సల్టెన్సీలు ఈ విధానాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నాయని వాన్స్ మండిపడ్డారు. విదేశాల నుంచి తక్కువ వేతనాలకే ఉద్యోగులను తెచ్చుకుంటూ... అమెరికాలోని స్థానిక కార్మికుల ఉపాధి అవకాశాలను కొన్ని కంపెనీలు దెబ్బతీస్తున్నాయని ఆయన విమర్శించారు.పన్ను చెల్లింపుదారుల సొమ్మును కాపాడటంతో పాటు వీసా మోసాలను అరికట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వాన్స్ చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిని ఇకపై ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారికి అమెరికాలోకి ప్రవేశం కూడా ఉండదని హెచ్చరించారు. అమెరికా కార్మిక శాఖ చేపట్టిన ఈ ఆకస్మిక దర్యాప్తులతో, ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులు, అక్కడ పనిచేస్తున్న కన్సల్టెన్సీల్లో ప్రస్తుతం తీవ్ర కలకలం రేగుతోంది.

## బహ్రెయిన్, కువైట్‌లో అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు

అందుకు ప్రతీకారంగా ఇరాన్ చమురు విక్రయాలపై ఆంక్షలు విధించింది. లైసెన్స్‌ను రద్దు చేసింది. రాత్రిపూట ఇరాన్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. హార్మూజ్‌లో సాధారణ పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడి చేసి, వాటికి నష్టం కలిగించినందుకు అమెరికా దళాలు ఇరాన్‌పై దాడులు చేశాయని యూఎస్ మిలటరీ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థలు, రాడార్లు, పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్ ఉపయోగించే 80కి పైగా చిన్న పడవలతో సహా పలు లక్ష్యాలపై దాడి చేసినట్లు పేర్కొంది. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే బహ్రెయిన్, కువైట్‌లపై ఇరాన్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో అమెరికా స్థావరాలకు ఏ మేరకు నష్టం వాటిల్లిందన్నది తెలియరాలేదు. బహ్రెయిన్ తన క్షిపణి హెచ్చరిక సైరన్‌ను మోగించింది. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. మరోవైపు అమెరికా దుందుడుకు చర్యపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఖలీబాఫ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. "బెదిరింపులు, బలవంతపు వసూళ్ల శకం ముగిసింది"అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఖలీబాఫ్ 'ఎక్స్'లో పోస్టుచేశారు. అమెరికా దాడులకు, ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

## ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది

టార్గెట్'నని అన్నారు. అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. గత 47 ఏళ్లుగా ఇరాన్ అదే విధమైన వైఖరిని కొనసాగిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నాయకత్వం గతంతో పోలిస్తే కొంత హేతుబద్ధంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు.ఇరాన్‌తో కొనసాగుతున్న చర్చలు ఇక ప్రయోజనం లేవని ట్రంప్ స్పష్టం చేశారు. "ఈ రాత్రే ఇరాన్‌పై మళ్లీ తీవ్ర దాడులు చేస్తాం. వారు రోజూ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చర్చలు కొనసాగించాలని చర్చల బృందం భావిస్తే కొనసాగించవచ్చని, కానీ వాటిపై తనకు నమ్మకం లేదన్నారు.మరోవైపు, అమెరికా బుధవారం జరిపిన వైమానిక దాడుల్లో తమ సైన్యానికి చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, బుషెహర్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని పేర్కొంది. అమెరికా ఏకపక్ష దాడులతో ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కూటమి పాలనలో ఏపీ అంధకారం

జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ చేతగానితనం వల్ల రాష్ట్రం అవినీతిలో నెంబర్ వన్‌గా మారిందని, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఐదేళ్ల స్వర్ణయుగ పాలనలో విద్యా, సంక్షేమ రంగాల్లో రాష్ట్రం సాధించిన కేంద్ర అవార్డులను గుర్తుచేసిన ఆమె, ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ తెచ్చిన 'రెడ్ బుక్ రాజ్యాంగం'తో అక్రమ కేసులు, లాకప్ డెత్‌లు పెరిగిపోయాయని.. వైయస్.జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేట్ పరం చేస్తూ తండ్రీకొడుకులు కమిషన్ల దందాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో 'మౌన విప్లవం' మొదలైందని, త్వరలోనే ఈ దుష్ట పరిపాలనకు ప్రజలు చరమగీతం పాడటం ఖాయమని లక్ష్మీ పార్వతి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమనారంటే...రాష్ట్రంలో ఏ వర్గాని చూసినా బాధ, దుఃఖం, ఏడుపులే కనిపిస్తునాయి. రైతులు రోడ్ల మీదకు వచ్చి పంటలు పారబోసి ఏడుస్తునా పట్టించుకునే నాథుడే లేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల పొట్ట గొడుతునారు. గత ఎనికల్లో ఈ ప్రభుత్వానికి సహకరించిన ఉద్యోగులు సైతం ఈరోజు రోడ్డున పడి బాధపడుతునారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని, తానే సెల్ ఫోన్ కనిపెట్టానని కోతలు కోసే చంద్రబాబును నమ్మి ప్రజలు ఘోరంగా మోసపోయారు. వైఎస్ జగన్ 5 ఏళ్ల పరిపాలన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక స్వర్ణయుగం. దీనికి కేంద్ర అవార్డులే నిదర్శనం. పేద వర్గాల సంక్షేమం కోసం వైయస్. జగన్ తీసుకున అద్భుత నిర్ణయాల వల్ల కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఎనో అవార్డులు వచ్చాయి.

### దేశం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి నేతల త్యాగాలను స్మరించుకుందాం!

దేశం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి నేతల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి, జాతీయ చైతన్యం, సేవా భావాన్ని విద్యార్థి సమాజంలో పెంపొందించాలనే లక్ష్యంతో 1949 జూలై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భవించిందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.**ABVP** ఆవిర్భావం నుంచి విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధి, జాతీయ సమైక్యత, సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థి శక్తిని దేశ నిర్మాణ శక్తిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి నేతల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని "జ్ఞానం -- శీలం -- ఏకత" అనే ఆదర్శాలతో సంస్థ ముందుకు సాగుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రారంభ దినోత్సవం సందర్భంగా సంస్థ నాయకత్వానికి, కార్యకర్తలకు, సభ్యులకు, విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి శక్తి దేశ ప్రగతికి బలమైన పునాదిగా నిలుస్తూ, విద్య, సేవ, సమాజాభివృద్ధి రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.నటుడు ప్రకాశ్‌రాజ్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

అంబటి రాంబాబు అన్నారు.గురువారం గుంటూరులో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. వైఎస్సార్సీపీ నేతలు అమరావతి రైతులను పరామర్శించడానికి వెళితే టీడీపీ నాయకులు తమపై దాడి చేశారని దానిపై పోలీసుల వద్దకు వెళితే కనీసం తమ ఫిర్యాదులను కూడా తీసుకోవడం లేదన్నారు.టీడీపీ నేతలే తమపై దాడిచేసి తిరిగి వారే వైఎస్సార్సీపీ నాయకులపై కేసు పెట్టారన్నారు. పోలీసులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ మట్నండితోక అశోక్ ఇచ్చిన ఫిర్యాదును ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. టీడీపీ నేతలు కానిస్టేబుల్‌పై దాడి చేసిన పోలీసులు కేసు నమోదు చేయలేదని అతనిపై దాడి చేసింది ఎవరో అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వంలో అరాచకం పెరిగి పోయిందని పోలీస్ స్టేషన్లలోనే హత్యలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడేది లేదని తెలిపారు.

### పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ

మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఇతర పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించి బాధిత కుటుంబాలకు న్యాయం చేసిందని తెలిపారు. అలాంటి పరిస్థితులు సృష్టించిన జగన్ ఇప్పుడు మత్స్యకారుల గురించి మాట్లాడటం, తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయించడం విడ్డూరంగా ఉందని, విమర్శలు చేసే ముందు తన ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్యకారుల సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకున్న మాజీ సియం జగన్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేశామని చెప్పారు. అలాగే ప్రభుత్వం లో పెండింగ్‌లో ఉన్న రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2024 జూన్ నెలలో విడుదల చేసి మత్స్యకారులకు అందించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం లాగా ఎటువంటి వైఫల్యాలు లేకుండా వారికి సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.ఇటీవల విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విస్తృత గాలింపు చర్యలు చేపట్టిందన్నారు. భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్టు అథారిటీతో పాటు సంబంధిత అన్ని సంస్థల సమన్వయంతో నిరంతర గాలింపు కొనసాగించామని తెలిపారు. మత్స్యకారులు గల్లంతైన సమాచారం ప్రభుత్వానికి ఆలస్యంగా అందినప్పటికీ విషయం తెలిసిన వెంటనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అత్యవసర చర్యలు ప్రారంభించామని చెప్పారు. అలాగే సాంకేతిక లోపం కారణంగా ఒడిశా తీరానికి సమీపంలో సముద్ర మధ్యలో చిక్కుకుపోయిన 10 మంది ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించి సురక్షితంగా రక్షించిందని మంత్రి తెలిపారు. ఒడిశా ప్రభుత్వ అధికారులతో నేరుగా సమన్వయం చేసి సంబంధిత యంత్రాంగాన్ని రంగంలోకి దింపడం ద్వారా మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడమే కాకుండా, వారికి అవసరమైన వైద్య సహాయం అందించి అనంతరం క్షేమంగా విశాఖపట్నానికి తరలించామని వెల్లడించారు.

# భూ వివాద రహిత ఏపీనే లక్ష్యం

ప్రజల ఆస్తులను కాజేసేందుకు, వారిలో భయాందోళనలు సృష్టించేందుకే దానిని తెచ్చారని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చామని గుర్తుచేశారు. "గత పాలకులు తమకు నచ్చని వారిని భయపెట్టేందుకు వారి భూములను 22ఏ జాబితాలో పెట్టేశారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కోవాలని చూశారు. భూమి పత్రాలపై, చివరికి సర్వే రాళ్లపై కూడా వారి ఫొటోలు వేసుకునారు. ఆ ఫొటోల పిచ్చిని రద్దు చేసి, ఇప్పుడు రాష్ట్ర రాజముద్రతో, పటిష్ఠమైన భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు అందిస్తునాం" అని చంద్రబాబు వివరించారు. ఈ పంపిణీని ఒక పవిత్ర ఉద్యమంగా చేపడుతునామని, 2027 మార్చి నాటికి రాష్ట్రంలోని 9,833 గ్రామాల్లో 72,70,605 పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తామని తెలిపారు.భూ సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. తిరుపతి, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో ఏళ్లుగా నలుగుతున భూ వివాదాలను పరిష్కరించామని తెలిపారు. డోన్ నియోజకవర్గంలో 2,074 ఎకరాల వక్ఫ్ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి రైతులకు న్యాయం చేశామని చెప్పారు. ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తులను సులభంగా బదిలీ చేసే ప్రక్రియను అమలు చేస్తునామనారు.రాయలసీమ ముఖచిత్రాని మారుస్తునామని, ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉనామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్మా డిఫెన్స్ ఫైటర్ జెట్ ప్లాంట్ (స్టెల్త్ యుద్ధ విమానం) వంటి భారీ పరిశ్రమలు వస్తునాయని, ఇక్కడ తయారైన ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లు దేశమంతా తిరుగుతాయని అనారు. రూ.40 వేల కోట్ల ప్రభుత్వ, రూ.60 వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడులతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 22 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందని, ఈ నేపథ్యంలో నీటి భద్రత కోసం 'జలధార' కార్యక్రమాని ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవడం ద్వారానే నీటి భద్రత సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ఈ దిశగా 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్‌డ్యామ్‌లు నిర్మించిన నంద్యాల జిల్లా యంత్రాంగాని ఆయన అభినందించారుఅధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్లచట్టాని రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు దానిని రద్దు చేశాం. భూ వివాదాల పరిష్కారానికి ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తునాం గత పాలకులు మీ భూమి పత్రాలపైన ఫోటోలు వేసుకునారు. సర్వే రాళ్లపై కూడా చిత్రాలు ముద్రించుకునారు ఆ ఫోటోల పిచ్చిని రద్దు చేసి రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తునాం కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లను పెట్టి తప్పులు లేకుండా రైతులు, భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తునాం ఇదో ఉద్యమంగా, పవిత్రమైన కార్యక్రమంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేపడుతునాం 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70.,605 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయాల్సి ఉంది ఏపీని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తులి సంబంధిత వ్యక్తులకు చెందేలా చేస్తునాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన భూవివాదాలను పరిష్కరించా డోన్ నియోజకవర్గంలో ఉన 2,074 ఎకరాల వక్ఫ్ భూములి కూడా 22ఏలో గత పాలకులు పెట్టారు. ఆ భూములి 22ఏ జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యలి పరిష్కరించాం రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యలి పరిష్కరించటంతో పాటు అని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తునాం రాయలసీమ ముఖ చిత్రాని మారుస్తునాం. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్మా డిఫెన్స్ ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతోంది రాయలసీమలో తయారైన ఎన్ ఫీల్డ్ బుల్లెట్ లు దేశమంతా తిరుగుతాయి. రూ.40 వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమ హార్టీ కల్చర్ హబ్‌గా మారుతుంది నగరాలు, పట్టణాల కంటే కడప జిల్లా లింగాల వంటి ప్రాంతాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉంది నంద్యాలలోనూ హార్టికల్చర్ అభివృద్ధికి ఎనో అవకాశాలు ఉనాయి.ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనాయి. ఈ సీజన్‌లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది అందుకే జలధార కార్యక్రమాని కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం. నంద్యాల జిల్లాలో 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్ డ్యామ్ లు నిర్మించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకుంటే నీటి భద్రత సాధ్యం అవుతుందిచింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు.పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు, వ్యవసాయం, ధాన్యం కొనుగోలు, మార్క్‌ఫెడ్ కార్యకలాపాలు, వ్యవసాయ యాంత్రీకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేతల్లో చూపిస్తోందే తప్ప మాటల్లో కాదని స్పష్టం చేశారు.

# దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలోనే 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని మంత్రి వెల్లడించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయమన్నారు.ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్న 10 శాతం బ్రోకెన్ రైస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించడం రాష్ట్రానికి లభించిన గొప్ప గుర్తింపని ఆయన అన్నారు. ప్రతి ధాన్యం బస్తాకు క్యూఆర్ కోడ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం, వాట్సాప్ ద్వారా ధాన్యం నమోదు వంటి సాంకేతిక సంస్కరణలు పారదర్శకతను మరింత పెంచాయని తెలిపారు. గత సీజన్‌లో గన్నీ బ్యాగులు, గోదాములు, రవాణా వంటి అంశాల్లో ఎదురైన సమస్యలను గుర్తించి, ఈ ఖరీఫ్ నుంచి రైతు సేవా కేంద్రాల్లోనే గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచడం, రవాణా ఖర్చులను 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తేమ కొలతల్లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఒకే కంపెనీ, ఒకే మోడల్ మాయిశ్చర్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 90 శాతం పని పూర్తైందని, ఖరీఫ్ నాటికి 100 శాతం పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో వరి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ముందుగానే అప్రమత్తం చేసి, వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.సివిల్ సప్లైస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. కన్నబాబు మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ధాన్యం సేకరణ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు కీలక భాగస్వాములని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చామని, రైతులకు సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారుప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పర్సెప్షన్) పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సూచిక పెరిగేలా కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మన పనితీరు, పారదర్శకత, సేవా నిబద్ధతే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాయని, అదే మన పనితీరుకు నిజమైన నిదర్శనమని కన్నబాబు పేర్కొన్నారు.సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ.. దేశంలోనే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ధాన్యం సేకరణ జరిపిందని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ధాన్యం సేకరణను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తోందని సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు తెలిపారు. 2023--24తో పోలిస్తే ధాన్యం సేకరణ 74 శాతం పెరిగి, మొత్తం 74 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు. ఖరీఫ్‌లో 63 శాతం, రబీలో 100 శాతం వృద్ధి నమోదైందని చెప్పారు. ఈ విజయానికి అధికారులు, జిల్లా యంత్రాంగం, రైస్ మిల్లర్లు, రవాణా సిబ్బంది సమష్టి కృషే కారణమని ఆయన అభినందించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు, సకాలంలో సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో మరింత సమర్థవంతంగా ధాన్యం సేకరణ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఢిల్లీ రావు పేర్కొన్నారు.ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ (రీజినల్ ఆఫీస్ ఏపీ) విజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం సేకరణలో అమలు చేస్తున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మెరుగైన వరి పథకం అమలులో రాష్ట్రం ముందంజలో ఉందని, 10 వేల మెట్రిక్ టన్నుల పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ధాన్యం బస్తాలకు క్యూఆర్ కోడ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని, ఇతర రాష్ట్రాలు కూడా ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయని చెప్పారు. ఈ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం, సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, ఎఫ్‌సీఐ, రైస్ మిల్లర్లు సమష్టిగా కృషి చేశారని యాదవ్ అభినందించారు.

## స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్‌తో పూర్తి భరోసా.. కొరియా పెట్టుబడిదారులకు లోకేశ్ హామీ

తయారీ కేంద్రం విస్తరించాలని కోరారు. పీబీవీ వాహనాలతో సహా ఈవీ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. విశాఖ సమీపంలో సీకేడీ అసెంబ్లీ, ఎగుమతి కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ కాంపోనెంట్లు, బ్యాటరీ సిస్టమ్‌ల తయారీ కేంద్రం ప్రతిపాదనను కియా ముందు ఉంచారు. ఈవీ పవర్‌ట్రెయిన్ టెస్టింగ్, వెహికల్ హోమోలోగేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతపురం కియా ప్లాంట్ కార్యకలాపాలను మరింత విస్తరించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కియా మోటార్స్ ప్రతినిధులు వెల్లడించారు.సౌత్ కొరియా విదేశాంగ ఉపమంత్రి సిసిలియా చుంగ్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. కొరియన్ పెట్టుబడిదారులకు నమ్మకమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. ఏపీ 3ఎస్ విధానం పెట్టుబడిదారులకు రక్షణ కవచమని చెప్పుకొచ్చారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్‌తో పరిశ్రమలకు పూర్తి భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపీ - కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్ ఏర్పాటుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కొరియాతో కలిసి సంయుక్త శిక్షణా అకాడమీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, టూరిజంలో కొరియన్ పెట్టుబడులకు ఆహ్వానం పలికారు. విశాఖ-బుసాన్/ఇంచియాన్ మధ్య ప్రత్యక్ష విమాన సౌకర్యం, ఏపీ యూనివర్సిటీల్లో కొరియన్ భాషా కేంద్రాల ఏర్పాటుకు మంత్రి విజ్ఞప్తి చేశారు. కొరియా- ఏపీ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న 3ఎ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఐదో రోజు ఆయన సియోల్‌లో ఆ దేశ రాజకీయ, విదేశీ వ్యవహారాల ఉప మంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో అందించే పన్ను రాయితీలు, తక్కువ ధరకే భూమి, సబ్సిడీల గురించి వివరిస్తూ.. ఏపీని నమ్మకమైన పారిశ్రామిక కేంద్రంగా మార్చుకునేందుకు కొరియా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కోరారు. ఏపీలో కొరియన్ కల్చరల్ సెంటర్, సంయుక్త శిక్షణా అకాడమీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.అంతకుముందు కియా మోటార్స్ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కియా ప్రాజెక్టుల విస్తరణపై పలు ప్రతిపాదనలు చేశారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఈవీ, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని విస్తరించాలి. విశాఖపట్నం పోర్టు సమీపంలో సీకేడీ అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలి. ఈవీ కాంపోనెంట్ల తయారీతో పాటు, ఈవీ పవర్‌ట్రెయిన్ టెస్టింగ్ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలి. మంత్రి ప్రతిపాదనలపై స్పందించిన కియా ప్రతినిధులు.. తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అధికార వర్గాల సమాచారం.

## చంద్రబాబు పాత్ర లేకుండా నాలుగు కేసుల్లో బెయిల్ వస్తుందా?"

టీడీపీ, జనసేనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కమ్మ కులానికి చెందిన రావణ్‌ను.. ఐడెంటిటీ మార్చి దళితుడిగా.. క్రిస్టియన్‌గా చూపించేందుకు టీడీపీ మీడియా, సోషల్ మీడియా తీవ్రంగా ప్రయత్నించిందటూ సంచలన వ్యాఖ్యలే చేశారాయన .రావణ్ పేరు రావణ్.. జోసఫ్ కాదు. అతను క్రిస్టియన్ కాదు. కుటుంబ సభ్యుల అభిప్రాయాలను కూడా పట్టించుకోకుండా అతడి ఐడెంటిటీని టీడీపీ అనుకూల మీడియా, సోషల్ మీడియా మార్చేసింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని దళితుడిగా, క్రిస్టియన్‌గా చూపించేందుకు టీడీపీ, ఎల్లో మీడియా ప్రయత్నించాయి అని అన్నారు. రావణ్ అరెస్టు తర్వాత పవన్ కళ్యాణ్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సెక్షన్లు చదివారు. అయితే జనసేన కార్యకర్తలు పెట్టిన కేసుల్లో బెయిల్ రావడానికి ఎవరు సహకరించారో చెప్పాలి. "జగన్ గానీ, మేము గానీ ఎవరికీ ఫోన్ చేసి బెయిల్ ఇప్పించమని చెప్పలేదు. చంద్రబాబు పాత్ర లేకుండా నాలుగు కేసుల్లో బెయిల్ వస్తుందా?" అని ప్రశ్నించారు. తెలుగు దేశం పార్టీ ఇకనైనా స్టోరీలు ఆపాలని.. ఈ బురద మాపై జల్లవద్దని నాని హితవు పలికారు.రావణ్ గత వీడియోలను పరిశీలిస్తే అతను ఎవరికీ అనుకూలంగా ఉన్నారో అర్థమవుతుందని కొడాలి నాని అన్నారు. చం?ద్రబాబు, లోకేష్, బాలకృష్ణలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. చిన్న సోషల్ మీడియా పోస్టులకే అరెస్టులు చేసే టీడీపీ ప్రభుత్వం.. రావణ్ విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని కొడాలి నాని ప్రశ్నించారు. "మావోయిస్టులకు మద్దతుగా పోస్ట్ పెట్టారని ఏడాది తర్వాత కేసులు పెట్టి అరెస్ట్ చేయడం ఏంటి? ఇంతకాలం గుడ్డి గుర్రానికి పళ్లు తోముతున్నారా? టీడీపీ మద్దతు లేకుండా నాలుగు కేసుల్లో బెయిల్ వస్తుందా?" అంటూ పశ్నలు గుప్పించారు.చంద్రబాబును నమ్ముకుంటే జనసేన మునిగిపోతుందని.. రావణ్ వ్యవహారమే అందుకు ఉదాహరణ అని అన్నారు."పిఠాపురం పోలీస్ స్టేషన్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట చెల్లడం లేదు. బిగ్‌బాస్ ఏం చెబితే పోలీసులు అదే చేస్తున్నారు. డిప్యూటీ సీఎం, డమ్మీ సీఎం పరిస్థితి ఇదే. యాక్టింగ్ సీఎం లోకేష్ మాటలే చెల్లుబాటు అవుతాయి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.హిందూ, క్రిస్టియన్ వర్గాలు కలిసిమెలిసి జీవిస్తున్నాయని కొడాలి నాని అన్నారు. ఒకే కుటుంబంలో రెండు మతాలకు చెందిన వారు ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం మతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేయొద్దని సూచించారు. దానివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండబోదని చెప్పారు.2029 ఎన్నికల్లో పరుశురాముడి గొడ్డలితో జగన్, చంద్రబాబు ప్రభుత్వాన్ని, టీడీపీని రాజకీయంగా సమాధి చేస్తామని గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నామని కొడాలి నాని అన్నారు. చంద్రబాబు ఇచ్చే కట్టెలు కొట్టడానికి కూడా పనికిరాని తుప్పు గొడ్డలి మాకు అవసరం లేదు అంటూ కొడాలి నాని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## 'ఈ కార్యక్రమం హౌస్‌ఫుల్‌గా ఉంది. ఇది ఒక బ్లాక్‌బస్టర్.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఆ దేశ ప్రధాని ఆంథోని అల్బనీస్‌తో కలిసి మెల్ బోర్న్ మీట్స్ మోదీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యాలు చేశారు.గురువారం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు గత కొన్నేళ్లలో ఎంతగా బలోపేతమయ్యాయో వివరించారు. తాను 2014లో తొలిసారి ఆస్ట్రేలియా పర్యటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, అది 28 సంవత్సరాల తర్వాత ఒక భారత ప్రధాని చేసిన తొలి ఆస్ట్రేలియా పర్యటన అని పేర్కొన్నారు.ఇప్పటివరకు తాను మూడుసార్లు ఆస్ట్రేలి యాను సందర్శించానని, ఇది తనకు ఒక "హ్యాట్రిక్" లాంటిదని మోదీ అన్నారు. ఈ మూడు పర్యటనలు భారత్-ఆస్ట్రేలియా మధ్య మరింత బలపడుతున్న ద్వైపాక్షిక భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.మెల్‌బోర్న్‌లో భారతీయ సమాజం ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికింది. భారీ సంఖ్యలో హాజరైన ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడిన మోదీ, ఈ కార్యక్రమాన్ని "హౌస్‌ఫుల్", "బ్లాక్‌బస్టర్"గా అభివర్ణిం చారు.తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, ఆ ప్రాంతపు సాంప్రదాయ యజమా నులను గుర్తు చేసుకుని, వారి పెద్దలకు గౌరవం తెలిపారు. గత పర్యటనల్లో సిడ్నీలో ప్రవాస భారతీయులతో సమావేశమైన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, మెల్‌బోర్న్‌లోని భారతీయులను కూడా కలవాలని చాలా రోజులుగా ఎదురుచూస్తు న్నానని చెప్పారు. "ఈ కార్యక్రమం హౌస్‌ఫుల్‌గా ఉంది. ఇది ఒక బ్లాక్‌బస్టర్. ఇంతకు ముందు నేను సిడ్నీలో మీ అందరినీ రెండుసార్లు కలిశాను. మెల్ బోర్న్ ప్రజలను కూడా కలవాలని ఎంతోకాలంగా అనుకుం టున్నా ను. అందుకే ఈసారి మెల్‌బోర్న్ ప్రజలతో కలిసి ఒక 'ఫ్లాట్ వైట్ కాఫీ' తాగాలని నిర్ణయించుకున్నాను" అని ప్రధాని మోదీ చెప్పు గా, సభలో ఉన్న వారు ఘనంగా చప్పట్లతో స్వాగతించారు. మెల్ బోర్న్ తనకు అద్భుతమైన స్వాగతం పలికిందని ప్రధాని మోదీ అన్నా రు. ఆస్ట్రేలియా ప్రధాని భారత్‌కు మంచి మిత్రుడని కొనియా డారు. ఈ రోజు గురువారం మెల్‌బోర్న్ మీట్ కార్యక్రమంలో మోదీతో కలిసి ఆస్ట్రేలియా ప్రధాని పాల్గొన్నారు. 2014లో తొలిసారి 2023లో రెండోసారి ప్రస్తుతం మూడోసారి ఆస్ట్రేలియా వచ్చానని తెలిపారు. అహ్మదాబాద్ క్రికెట్ స్టేడియం ప్రపంచంలోనే అతిపెద్ద దని అదే విధంగా మెల్ బోర్న్ స్టేడియం క్రికెట్‌కు ఐకానిక్‌గా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. మెల్‌బోర్న్‌ను మినీ ఇండియాగా పిలుస్తారని భారతీ యుల పండుగలను ఈ ప్రాంతంలో ఎంతో ఘనంగా జరుపుకు ంటారని తెలి పారు. "ప్రపంచ దేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఓ స్ఫూర్తి మోదీ నాయకత్వంలో భారత్ ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా మారింది" అని భారత ప్రధానిని ప్రశంసిస్తూ మాట్లాడారు. కాగా ప్రధాని మూడు దేశాల పర్యటనలో భాగంగా జూలై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు.తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న రూ.1,400 కోట్ల అవినీతి సొమ్ము అమరవీరుల కుటుంబాలకు పంచాలి. నా కంఠంలో ప్రాణం ఉండగా మళ్లీ బీఆర్ఎస్ లోకి వెళ్లను. మా పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా కంప్లైంట్స్ ఇచ్చారు. నా ప్రజా పోరాటాలను ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, బీజేపీలతో చేతులు కలుపుతున్నారు.

## నందవరం శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు





నంద్యాల, నేటి శుభోదయ ::: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం ప్రత్యేక పూజలు చేశారు.నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ఈ ఓ ఎన్. శ్రీనివాస రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పి. వి. నాగార్జునరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి వి కుమార్ రెడ్డిలు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధక్షిణ అనంతరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అర్చన, అభిషేకం, శ్రీ చక్రంకు కుంకుమార్చన తదితర విశేష పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తీర్థ ప్రసాదం అందజేసి ఆలయ మర్యాదలతో సన్మానం చేసి ఆశీర్వదించారు.

## పార్లమెంటరీ పార్టీ నేతగా ఎం పి వద్దిరాజు రవిచంద్ర ను నియమించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్




న్యూఢిల్లీ, హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమితులయ్యారు. ప్రస్తుతం పార్లమెంటరీ పార్టీ ఉప నేతగా వ్యవహరిస్తున్న రవిచంద్రను బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమించారు.బీసీలతో పాటు బహుజనులు, పార్టీకి రవిచంద్ర అందిస్తున్న సేవలను గుర్తించిన కేసీఆర్ ఆయన్ను రెండో సారి రాజ్యసభకు పంపడం జరిగింది.రాజ్యసభ సభ్యుడిగా ఉన్న డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ శాసనమండలికి వెళ్లడంతో,ఆ స్థానంలో రవిచంద్రను కేసీఆర్ ఎంపిక చేశారు.ఆ తర్వాత కేసీఆర్ ఆశీస్సులతో రెండో సారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నుంచి రాజ్యసభకు నలుగురు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర ఎన్నికయ్యారు. పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సురేష్ రెడ్డి ఇటీవల రిటైర్ కాగా,ఆ స్థానంలో రవిచంద్రను బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నియమించారు.రవిచంద్ర పదవీ కాలం 2030 ఏప్రిల్ వరకు ఉంది.ఆయన పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం, బొగ్గు,గనుల శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.- కేసీఆర్, కేటీఆర్ లకు కృతజ్ఞతలు తెలియజేసిన రవిచంద్ర

తనను పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎంపిక చేయడం పట్ల వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, కార్యనిర్వహక అధ్యక్షులు కే.టీ.రామారావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, ధన్యవాదాలు చెప్పారు.బీసీ వర్గానికి చెందిన తనను రాజ్యసభకు రెండు పర్యాయాలు పంపడమే కాకుండా పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడం పట్ల రవిచంద్ర హర్షం వ్యక్తం చేస్తూ తనపై ఉంచిన ఈ గురుతర బాధ్యతను వినమ్రంగా స్వీకరించి,గౌరవిస్తూ తెలంగాణ ప్రజల గొంతును పార్లమెంటులో బలంగా వినిపిస్తానని, పార్టీని మరింత శక్తివంతం చేసేందుకు, కేసీఆర్ గారిని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

## మాజీ సిఎం జగన్ రాయలసీమకు చేసిందేమిలేదు

**సీఎం చంద్రబాబు వల్లే రాయలసీమలో కొత్త పరిశ్రమలు,హార్టికల్చర్ హాబ్ గా మారుతోంది.జగన్ అంటా జగన్ రెడ్డి అనమా- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, బనగానపల్లె, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా బనగానపల్లెలో గురువారం మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సీఎం సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఒకప్పుడు కరవు, వలసలు, సాగునీటి కొరతతో గుర్తింపు పొందిన రాయలసీమ నేడు నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయం, పారిశ్రామికీకరణతో కొత్త దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాయలసీమ అపార అవకాశాలు కలిగిన ప్రాంతమని, ఉద్యానవన పంటలు, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ రంగాల అభివృద్ధికి అనువైన ప్రాంతంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాయలసీమను దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ఉద్యానవన పంటల సాగులో గణనీయమైన భాగం రాయలసీమలోనే సాగు అవుతోందని, దీని ద్వారా సుమారు ఆరు లక్షల మంది రైతులు ప్రత్యక్షంగా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. విలువ ఆధారిత వ్యవసాయం, కోల్డ్‌చైన్ మౌలిక సదుపాయాలు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పారదర్శకమైన, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. దీంతో దేశీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపు తున్నాయని, ఫలితంగా కొత్త పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాయలసీమ ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో మరింత ముందంజలో నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు.

## రైతులకు అండగా తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి

**సొంత నిధులతో యాడికి కాలువ పూడికతీత పనులు**



యాడికి జులై 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అశ్మిత్ రెడ్డి రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. యాడికి మండల పరిధిలోని పచ్చారుమేకలపల్లి వద్ద ఉన్న యాడికి కాలువలో గురువారం ఆయన తన సొంత నిధులతో పూడికతీత, ముళ్లపొదల తొలగింపు పనులను ప్రారంభించారు. గత కొంతకాలంగా కాలువలో ముళ్లపొదలు పేరుకుపోయి, పూడిక నిండిపోవడంతో సాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి తక్షణమే స్పందించి, ప్రభుత్వ నిధుల కోసం నిరీక్షించకుండా తన సొంత ఖర్చులతో జేసీబీలను రంగంలోకి దించి పనులను వేగవంతం చేయించారు. కాలువ పూడికతీతతో ఆయకట్టు రైతులకు సాగునీరు సజావుగా అందుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించి సొంత నిధులతో పనులు చేయించిన ఎమ్మెల్యే అశ్మిత్ రెడ్డికి ఈ సందర్భంగా పచ్చారుమేకలపల్లి గ్రామస్తులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆలయాల అభివృద్ధి, ధూప దీప నైవేద్య పథకం విస్తరణ, కొత్త పనులకు నిధులు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కీలక నిర్ణయాలు



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, “నేటి శుభోదయ” ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో కామన్ గుడ్ ఫండ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కార్యదర్శి కన్నబాబు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, దేవాదాయ శాఖ సలహాదారు సీత రామాంజనేయ ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ శేఖర్, స్థపతి పరమేశ్వరప్ప, దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమావేశంలో కామన్ గుడ్ ఫండ్ ద్వారా చేపడుతున్న ఆలయాల అభివృద్ధి పనులు, ధూప దీప నైవేద్య పథకం రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కొత్త ప్రతిపాదనలు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, పెండింగ్ పనుల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

-- కామన్ గుడ్ ఫండ్ ధర్మ పరిరక్షణకు అండ

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కామన్ గుడ్ ఫండ్ హిందూ ధార్మిక సంస్థల అభివృద్ధికి అత్యంత కీలకమైన నిధి అని పేర్కొన్నారు. 6(సి) కేటగిరీకి చెందిన సంస్థలను మినహాయించి మిగిలిన దేవాలయాలు, ధార్మిక సంస్థలు తమ అంచనా ఆదాయంలో 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్‌కు జమ చేస్తాయని తెలిపారు.

ఈ నిధులను ఆలయాల పునరుద్ధరణ, పరిరక్షణ, వేద, ఆగమ పాఠశాలల స్థాపన, బలహీన వర్గాల గృహ నిర్మాణ కాలనీల్లో దేవాలయాల నిర్మాణం, ఆర్థికంగా బలహీనమైన దేవాలయాలకు ధూప-దీప-నైవేద్యాల నిర్వహణ, హిందూ ధర్మ ప్రచారం వంటి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వివరించారు.

- గత ప్రభుత్వం పెండింగ్ పనులకు వేగం, కొత్త పనులకు భారీ నిధులు

2019-20 నుంచి 2023-24 వరకు గత ప్రభుత్వం 919 దేవాలయాలకు రూ.640.50 కోట్లు మంజూరు చేసినప్పటికీ, కేవలం 372 దేవాలయాల్లో మాత్రమే రూ.225.04 కోట్లతో పనులు పూర్తయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెండింగ్ పనులకు ప్రాధాన్యతనిస్తూ 282 దేవాలయాల్లో రూ.181.38 కోట్లతో పనులు పూర్తి చేయగా, మరో 236 దేవాలయాల్లో పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని చెప్పారు.

అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా 659 దేవాలయాలకు రూ.789.92 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది.

- సిజిఎఫ్ పనుల పురోగతిపై సమీక్ష

2024-25 నుంచి 2026-27 వరకు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మంజూరైన పనుల పురోగతిపై మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. మొత్తం 659 అభివృద్ధి పనులకు అనుమతి లభించింది.పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, పెండింగ్ టెండర్లు, టెక్నికల్ శాంక్షన్లు, పరిపాలనా అనుమతులను వేగవంతం చేసి అన్ని పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

- కొత్త ప్రతిపాదనలకు ప్రాధాన్యం

రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీలు పంపిన అభివృద్ధి ప్రతిపాదనలను కమిటీ పరిశీలించిందని, నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతిపాదనలకు దశలవారీగా కామన్ గుడ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

- గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని 276 దేవాలయాల అభివృద్ధికి రూ.87.03 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, అన్ని పనులను పుష్కరాల నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

- ప్రతి గ్రామంలో ఆలయం లేదా భజన మందిరం

టీటీడీ సహకారంతో రూ.750 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఆలయం లేదా భజన మందిరం ఏర్పాటు చేసే మహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.

- ధూప దీప నైవేద్య పథకం విస్తరణకు ఆమోదం

గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఆదాయ వనరులు లేని దేవాలయాలు, అక్కడ సేవలందిస్తున్న అర్చకులకు ఆర్థిక సహాయం అందించేందుకు అమలవుతున్న ధూప దీప నైవేద్య పథకం

పై కూడా సమావేశంలో సమీక్ష జరిగింది.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 6,137 దేవాలయాలు, అర్చకులు ఈ పథకం కింద లబ్ధి పొందుతుండగా, ఇందుకోసం ప్రతి నెల రూ.6.13 కోట్లు, సంవత్సరానికి రూ.73.64 కోట్లు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఖర్చు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

ఇటీవల అందిన దరఖాస్తులను పరిశీలించగా మరో 122 దేవాలయాలు ఈ పథకానికి అర్హత సాధించినట్లు కమిటీ గుర్తించింది.

దీంతో ఆ 122 దేవాలయాలను కూడా ధూప దీప నైవేద్య పథకం పరిధిలోకి తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి నెల అదనంగా రూ.12.20 లక్షలు, సంవత్సరానికి రూ.1.46 కోట్లు కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయనున్నారు.

- ధర్మ పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

హిందూ ధర్మ పరిరక్షణ, ఆలయాల పునరుద్ధరణ, భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం, ఆర్థికంగా బలహీనమైన దేవాలయాలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కామన్ గుడ్ ఫండ్‌ను అదే లక్ష్యంతో పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రంలోని ప్రతి ఆలయం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం.” అని మంత్రి ఆనం తెలిపారు

## యాడికిలో అట్టహాసంగా చిన్న పీర్ల పండుగ

**భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం**



యాడికి జులై 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలో చిన్న పీర్ల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భారీ ఎత్తున జరిగాయి. మండల కేంద్రంలోని బోయ వీధిలో వెలసిన చిన్న పీర్ల స్వాముల ఊరేగింపు, అగ్నిగుండ ప్రవేశ మహోత్సవాన్ని స్థానికులు అట్టహాసంగా నిర్వహించారు. పండుగలో భాగంగా బుధవారం రాత్రి ‘పెద్ద సరిగెత్తు’ పురస్కరించుకుని స్వాములకు ఘనంగా ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు తమ బరువుకు సమానమైన చక్కెరను స్వాములకు తూకం (తులభారం) వేసి సమర్పించి భక్తి చాటుకున్నారు. అనంతరం గురువారం ఉదయం చిన్న పీర్ల స్వాములను పురవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. భక్తుల జయజయధ్వనాల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం, గంధం సమర్పణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు యాడికి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో పీర్ల చావిడి పరిసరాలు జనసందోహంగా మారాయి

## అధికారుల నిర్లక్ష్యం వల్లనే కొండరెడ్డి బాలిక ‘సమ్మక్కప్రియ’ మృతి

**79 ఏళ్ల స్వతంత్ర భారతంలో రోడ్లు,**

**వైద్యం లేక డోలీలపై మోస్తూ ప్రాణాలు కోల్పోవాలా -- సిపిఎం నిలదీత**




చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం జిల్లా, కూనవరం మండలం కార్మన్ కొండ గ్రామానికి చెందిన కొండరెడ్డి సామాజికవర్గానికి చెందిన గిరిజన మహిళ సమ్మక్క ప్రియ(18) పాము కాటుకు గురై, సకాలంలో సరైన వైద్యం అందక మృతి చెందిన ఘటనపై సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా. రామారావు తీవ్ర దిగ్భ్రాంతిని, తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.గురువారం నాడు చింతూరు లో సీసం. సురేష్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల ఘోర నిర్లక్ష్యం, కనీస మానవత్వం లేని ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ ఆసుపత్రుల తీరు వల్లే ఒక నిండు ప్రాణం బలి అయిందని ఆయన స్పష్టం చేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు దాటినా, నేటికీ గిరిజన గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేకపోవడం మన వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనం. పాము కాటుకు గురైన బాధితురాలిని రోడ్డు సౌకర్యం లేక బంధువులు డోలీలో మోసుకుంటూ, నాలుగు కొండలు దాటి కాలినడకన కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాల్సి రావడం అత్యంత బాధాకరం. అంతటి అత్యవసర స్థితిలోనూ కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో లేకపోవడం, ఆపై చింతూరు ఏరియా ఆసుపత్రి, భద్రాచలం, విజయవాడ ఆసుపత్రుల చుట్టూ తిప్పినా మెరుగైన వైద్యం అందించకపోవడం క్షమించరాని నేరం. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి ఫోన్ చేసినా స్పందించకపోవడం గిరిజనుల ప్రాణాల పట్ల అధికారులకు, ప్రభుత్వ యంత్రాంగానికి ఉన్న నిర్లక్ష్య వైఖరిని స్పష్టం చేస్తోంది.కూటూరు నుంచి గుంటూరు వరకు వేలాది రూపాయలు ఖర్చు చేసి, ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతున్న బాలికను చేర్చుకోవడానికి నిరాకరించిన ఆసుపత్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అయన డిమాండ్ చేశారు . కొండల్లో నివసించే కొండరెడ్డి ఆదివాసీల పట్ల వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధం. జిల్లా యంత్రాంగం మరియు వైద్యారోగ్య శాఖల వైఫల్యం వల్లే ఈరోజు ఒక కుటుంబానికి ఆధారమైన మహిళ దూరమైంది అన్నారు.బాధిత కొండరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే అండగా నిలిచి, రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి మరియు ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి అని డిమాండ్ చేశారు. అదేవిదంగా కూనవరం మండలం కార్మన్ కొండ మరియు పరిసర గిరిజన గ్రామాల్లో ఉన్న రోడ్డు సౌకర్యాల కొరతను తక్షణమే తీర్చాలి. ప్రతి ఆదివాసీ గ్రామానికి పక్కా రహదారి నిర్మించాలనీ తెలిపారు. బాధితురాలి తండ్రి లక్ష్మారెడ్డి ఫోన్ చేసినా స్పందించని చింతూరు ఐటీడీఏ అధికారిపై, అలాగే అత్యవసర స్థితిలో అడ్మిషన్ నిరాకరించిన ఆసుపత్రుల అధికారులపై పోలవరం జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటలూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా, అవసరమైన యాంటీ స్నేక్ వెనమ్ (పాము కాటు మందులు) నిల్వలు ఉండేలా కలెక్టర్ ప్రత్యేక నిఘా పెట్టాలి అని అన్నారు. ఈ ఘోర ఉదంతంపై పోలవరం జిల్లా కలెక్టర్ గారు తక్షణమే జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు. వెంకట్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, బాబు బొర్రయ్య, చింత. రాంబాబు వెంకమ్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

## ఆడపడుచులకు నాలుగో విడత బంగారు వరలక్ష్మి కానుక పంపిణీకి శ్రీకారం...!!

**- ఆషాడ, శ్రావణమాసంలో 25 వేలు పట్టు చీరలు పంపిణీ చేస్తాం...!**

**- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు ‘కంబాల శ్రీనివాసరావు..!!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం నాలుగో విడత పంపిణీకి సిద్ధం చేశామని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ-1) గా నియమించిన అనంతరం నియోజకవర్గంలో 248 మంది బీఎల్ఏ-2లను నియమించి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంపై అధిష్టానం నుంచి తమకు ప్రసంశలు కూడా అందినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మహిళలకు బంగారు వరలక్ష్మి కానుకను ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. మహిళలలో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ ఏడాది నాలుగో విడత బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని, అదే విధంగా కంబాల కానుక వనితల వేడుక కార్యక్రమంలో భాగంగా మహిళలకు పట్టుచీరలు పంపిణీ, ఈ రెండు కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట, గోకవరం, నాలుగు మండలాల్లోని 22 గ్రామాలను ఎన్నుకోవడం జరిగిందని ,ఆయా గ్రామంలోని మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేస్తామన్నారు. ఇది వరకు లక్కీడ్రా నిర్వహించి, డ్రాలో గెలిపోందిన మహిళలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగేదని, ఇప్పుడు అలా కాకుండా ఒక గ్రామంలో ఉన్న మహిళలందరికీ సంపూర్ణంగా పట్టు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దాదాపుగా 25 వేలు పట్టు చీరలు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆగస్టు 2వ తేదీ నుంచి బంగారు వరలక్ష్మి కానుక నాలుగోవ విడత ప్రారంభమవుతుందని తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పలు ఉపాధ్యాయ సంఘాలు తనను కలిసి ఎన్నికల్లో నిలబడాలని కోరడం జరిగిందన్నారు. తాను సునితంగా తిరస్కరించడం జరిగిందని, మా పార్టీ అధిష్టానం నిర్ణయానికి అనుకూలంగా వ్యవహరిండం జరుగుతుందన్నారు. తనపై ఎంత అభిమానం చూపించినందుకు గాను ఉభయగోదావరిలోని ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవం నాడు ఒక్కో పట్టు చీరను పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, ఆళ్ల శివ నాగరాజు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, వీరాంజలి తదితరులు పాల్గొన్నారు...

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రజలకు అంకితం చేస్తాం..!!

**హార్టికల్చర్ సిబ్బందితో పరిశీలించిన మాజీ రాష్ట్ర కార్యదర్శి బొండాజగన్నాథం (జగన్)**



( నేటి శుభోదయ జులై : 10 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అభివృద్ధి పనులను మాజీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ హార్టికల్చర్ ఆఫీసర్ దాసుబాబు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కాబోతుందని అవసరమైన ప్రదేశాలలో మొక్కలను నాటాలని, వార్డ్ లో ఉన్న పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. దినదిన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో మా వార్డు స్మార్ట్ వార్డ్ గా తీర్చి దిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, జాన్ రమేష్, బొడ్డా సన్యాసి,ఆదినారాయణ, దశరద, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషనుకు వచ్చే మహిళల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలి..!!

**విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్**



( నేటి శుభోదయ జులై : 10 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విజయనగరం మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీగా పి.వి.వి. నరసింహ రావు జులై 9న బాధ్యతలు చేపట్టారు. అనంతరం, జిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్.దామోదర్,ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేయగా, జిల్లా ఎస్పీ డీఎస్పీ వార్కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్.దామోదర్ మహిళా పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, ఫిర్యాది దారులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను సహృదయంతో విని, వాటిని పరిష్కరించేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు, విద్యార్థినులకు భద్రత, రక్షణ చట్టాలపట్ల అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. మహిళల భద్రతకు రూపొందించిన శక్తి ఎస్.ఓ.ఎస్. మొబైల్ యాప్ పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని, ఆపద సమయంలో శక్తి యాప్ వినియోగించి, రక్షణ ఎలా పొందవచ్చునో ప్రజలకు వివరించడం పట్ల దృష్టి పెట్టాలని డీఎస్పీ పి.వి.వి.నరసింహ రావుకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ దిశానిర్దేశం చేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి..!!

– విజయనగరం ఇంచార్జ్ డిఎస్పీ ఎస్.రాఘవులు

– శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరన్న డిఎస్పీ ఎస్.రాఘవులు

– ముందస్తు అనుమతులు పొందకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్న డిఎస్పీ ఎస్.రాఘవులు



( నేటి శుభోదయ జులై : 10 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విజయనగరం సబ్ డివిజనులో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 30 పోలీసు చట్టంను జూలై 10 నుండి ఆగస్టు 8 వరకు అమలు చేస్తున్నామని విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఎస్.రాఘవులు జూలై 9న తెలిపారు. విజయనగరం సబ్ డివిజను పరిధిలో సెక్షను 30 పోలీసు చట్టం అమలులో ఉన్నందున పోలీసుశాఖ అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేదమన్నారు. పోలీసుశాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని, అందుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నడుచుకొని, శాంతియుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసనలు తెలిపేందుకు ముందుగా విజయ నగరం డిఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని, అనుమతులు పొందాలన్నారు. కావున, ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, ముందస్తు అనుమతులతోనే ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. నిబంధన లను ఉల్లంఘించి ఎవరైనా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఎస్.రాఘవులు హెచ్చరించారు.

## గన్నవరం కు గత వైభవం తీసుకురావడమే నా లక్ష్యం

-విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు




గన్నవరం, జులై 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం కు గత వైభవం తీసుకువస్తానని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నానని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ కమిటీ అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ మాట్లాడుతూ తాను ఎప్పుడూ ప్రైవేట్ పంచాయతీలు, సివిల్ సెటిల్మెంట్లు చేయలేదని భూముల వ్యవహారాల్లో ఎలాంటి జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు. గత 12 సంవత్సరాలుగా రైతులకు ఉచితంగా మట్టి ఇవ్వని పరిస్థితిని మార్చి, ఇప్పుడు ఉచితంగా మట్టి అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ అక్రమాలు, రికార్డుల తారుమారు, భూదోపిడీ జరిగిన అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించి విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. మాజీ ఎమ్మార్వోలు నరసింహారావు, మాధురి హయాంలో జరిగిన వ్యవహారాలపై కూడా విచారణ జరగాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. మర్లపాలెం ప్రాంత రైతుల భూములు 22-ఏ జాబితాలో చేరడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని సరిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఏర్పడ్డాయని, ప్రస్తుతం డబ్బు ఇచ్చే వారు కూడా వెనుకడుగు వేస్తున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. సేల్ డీడ్ చేసిన తర్వాత భూములు తిరిగి ఇవ్వని ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. భూ తాకట్టు వ్యవహారాలను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని రెవెన్యూ మంత్రిని, ముఖ్యమంత్రిని అసెంబ్లీ వేదికగా కోరినట్లు తెలిపారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ భూముల వివాదాలు, ప్రైవేట్ పంచాయతీలు, సెటిల్మెంట్లలో జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు. గతంలో జరిగిన విధంగా పనికిమాలిన రాజకీయాలు, వ్యక్తిగత సెటిల్మెంట్లు తన హయాంలో ఉండవని, గన్నవరం నియోజకవర్గంలో అలాంటి వ్యవహారాలకు తావు ఉండదని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.

## తప్పిపోయిన వ్యక్తిని 24 గంటల్లో గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగింపు పెందుర్తి పోలీసులు..!!




( నేటి శుభోదయ జులై : 10 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న శ్రీ తోట ఉమామహేశ్వరరావు, వయస్సు సుమారు 53 సంవత్సరాలు, 07.07.2026 తేదీన సాయంత్రం సుమారు 4.30 గంటలకు వాకింగ్‌కు వెళ్తున్నానని ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో, ఆయన భార్య శ్రీమతి తోట హేమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 08.07.2026 తేదీన పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.264/2026 మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ కె. సుమిత్ కుమార్ ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టారు. విచారణలో, తప్పిపోయిన వ్యక్తికి అనారోగ్య కారణాలతో మతిమరుపు (మెమరీ లాస్ ) సమస్య ఉన్నట్లు తెలుసుకొని, ఆయన వెళ్లే అవకాశం ఉన్న ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు నిర్వహించారు. అదేవిధంగా పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను సేకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో, కేసు నమోదు చేసిన 24 గంటల్లోపే, శ్రీ తోట ఉమామహేశ్వరరావు వారిని పెందుర్తి సమీపంలోని ఒక రహదారి పక్కన క్షేమంగా గుర్తించి, వెంటనే ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, వారి సమక్షంలో భద్రంగా అప్పగించారు. తప్పిపోయిన వ్యక్తిని అత్యంత వేగంగా గుర్తించి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించినందుకు, శ్రీ తోట ఉమామహేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్థానిక ప్రజలు పెందుర్తి పోలీసుల సత్వర స్పందనను, చాకచక్యమైన దర్యాప్తును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి: మతిమరుపు లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబ సభ్యులు బయటకు వెళ్లే సందర్భాల్లో వారి వద్ద గుర్తింపు కార్డు, సంప్రదింపు నంబర్లు ఉంచడం, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇలాంటి సంఘటనలను నివారించవచ్చని పెందుర్తి పోలీసులు సూచిస్తున్నారు.

## "అంకాలమ్మ కు జలాభిషేకం"



తాడేపల్లిగూడెం జులై 9 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ)::: జూలై దాటుతున్న వర్షాలు ముఖం చాటేస్తుండడంతో తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు లో అంకాలమ్మ తల్లికి జలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పులమోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో కలశాలతో గ్రామంలో ఊరేగింపుగా వచ్చి ఆలయంలో అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కోనేరు నీటితో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా మే జూన్ నెలలోనే వర్షాలు పడి వరి నాట్లు వేగంగా సాగేవని కానీ ఈ ఏడాది జూలై దాటుతున్న వర్షాలు ముఖం చాట్ చేయడంతో రైతులకు ఇబ్బందిగా ఉందని అమ్మవారి అనుగ్రహంతో వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొట్టా వెంకన్న, బొట్ట మునేశ్వరరావు, పొలమోల శ్రీనివాసరావు, బండి సూర్య గణపతిరావు, రుద్ర రామచంద్రరావు, రాజులపాటి వెంకటేశ్వరరావు, జానా బాల బాలాజీ, గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతలో హై టెన్షన్ ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే మధ్య సవాళ్లు

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నివాసాల వద్ద పోలీసులు మోహరింపు

వైసిపి నాయకులను కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు

మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ , హిందూపురం సమన్వయకర్త దీపిక లను అరెస్ట్ చేసిన పోలీసులు

మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ రోడ్డుమీద బైటాయింపు

మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, మాధవ్ ను అరెస్టు చేసిన పోలీసులు



అనంత పురం బ్యూరో 09 నేటి శుభోదయ:అనంతపురం నగరంలో గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గత నెలరోజుల క్రిందట రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి భద్రత తొలగించడంతో ప్రకాష్ రెడ్డి ,పరిటాల కుటుంబం, కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడంతో జీర్ణించుకోలేక ప్రతిపక్షంలో ఉన్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి వన్ ప్లస్ వన్ ఉన్న భద్రతను తొలగించారు. గత వైసిపి ప్రభుత్వంలో తనకు 2o2 గన్ మెన్ లు ఇవ్వడంతోపాటు పోలీసు ప్రొటెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. గత 30 సంవత్సరాల నుండి పెనుకొండ , రాప్తాడు, ధర్మవరం, తాడిపత్రి ప్రాంతాలు ఫ్యాక్షన్ ప్రాంతాలుగా గుర్తించబడ్డాయి . ప్రస్తుతం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కి గన్ మెన్ లు కంటిన్యూ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం 2024 సంవత్సరంలో అధికారంలోకి వచ్చారు. గత రెండు సంవత్సరాల నుంచి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడంతో జీర్ణించుకోలేక రాప్తాడు నియోజకవర్గంలో ప్రజల్లో ఉన్న ఆదరణ తగ్గించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏడాదికిందట తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వరుసకు బంధువైన మహేష్ రెడ్డి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. రెండు సంవత్సరాల క్రిందట సాధారణ ఎన్నికలు జరిగినప్పుడు మహేష్ రెడ్డి ప్రకాష్ రెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నట్లు పలుమార్లు వైసిపి శ్రేణులు ఆరోపించారు. మహేష్ రెడ్డి ఎన్నికల ముందు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లకు మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆ ఎన్నికల్లో తనను ఓడించడానికి ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. మహేష్ రెడ్డి విలాసాలకు అలవాటు పడి తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి పలుమార్లు మహేష్ రెడ్డికి సూచనలు సలహాలు ఇచ్చిన మార్పు రాలేదని భావించారు. మహేష్ రెడ్డి తమ వాడని ఓ ప్రైవేట్ బ్యాంకులో 20 లక్షల డబ్బులు కూడా తోపుదుర్తి కుటుంబం సహాయ సహకారాలు అందించినట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికల ముందు మహేష్ రెడ్డి పరిటాల కుటుంబానికి మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిసింది. అయితే మహేష్ రెడ్డి తోపు దుర్తి సోదరులపై ఆరోపణలు చేస్తూ వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పలుమార్లు చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి లపై విమర్శలు చేసిన వాటిని వారు లెక్కచేయకుండా సహాయ సహకారాలు అందిస్తున్నారు. మహేష్ రెడ్డి తండ్రి తన కొడుకు చెడిపోతున్నాడని తోపు దుర్తి సోదరులకు చెప్పుకొచ్చారు. ఎన్నో మార్లు మహేష్ రెడ్డికి ఫోన్లు చేసి మార్పు చెందాలని సూచించిన మహేష్ రెడ్డి వినలేదు. మనస్థాపానికి గురైన మహేష్ రెడ్డి అనంతపురం సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. అయితే మహేష్ రెడ్డి తనను చంపుతారని ఇందులో రాజశేఖర్ రెడ్డి ప్రమేయం ఉందని పలుమార్లు బెదిరించారని మహేష్ రెడ్డి ఆత్మహత్యకు తోపు దుర్తి సోదరులు కారణమని పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారు. ఈ నేపథ్యంలో గత రెండు నెలల కిందట తోపు దుర్తి రాజశేఖర్ రెడ్డి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజశేఖర్ రెడ్డి నీ కోర్టు కు తీసుకెళ్లడంతో అనంతపురం జిల్లా జడ్జి 14 రోజులు రిమాండ్ కు రాజశేఖర్ రెడ్డిని తరలించారు. ఈ నేపథ్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద రాప్తాడు వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ,వైసీపీ నాయకులు , కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని భారీ ఎత్తున తరలివచ్చి ధర్నా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఒకపక్క ప్రకాష్ రెడ్డి కి గన్మెన్లు తొలగించడం తన సోదరున్ని జైలుకు పంపడం జరిగింది. గత రెండు నెలల నుంచి రాజశేఖర్ రెడ్డి జైలులోని ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కడప జిల్లా పొద్దుటూరుకు వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా సింగనమల ప్రాంతంలో కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే కి చెందిన ట్రిప్పరు ప్రకాష్ రెడ్డి కారుకు టచ్ చేసే సమయంలో ఆయన పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు. దీంతో ప్రకాష్ రెడ్డి తనకు పరిటాల కుటుంబం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ల నుంచి ప్రాణహాని ఉందిని చెప్పుకొచ్చారు. దీంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబులు ప్రకాష్ రెడ్డి పై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై నానా దుర్భాషలాడ డం జరిగింది. తనకు ఏడు కోట్లు విలువ చేసే విల్లా ఉందని బెంగళూరులో అక్రమాస్తులు సంపాదించారని రుజువు చేస్తే ఇంటికి వచ్చి నిలదీస్తానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అనడం గురువారం డేట్ లైన్ విధించడంతో జిల్లా పోలీసులు అప్రమత్తమై గొడవలు జరుగుతాయని ఉద్దేశంతో అప్రమతమై ప్రకాష్ రెడ్డి వద్ద భారీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి మాజీ ఎమ్మెల్యేలు వైసిపి నాయకులు ,కార్యకర్తలు తరలివస్తున్న సమయంలో మాజీ ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో రాంనగర్లో టిడిపి నాయకులు, వైసీపీ నాయకులు నివాసాల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన వైసీపీ కార్యకర్తలు ధర్నా చేపట్టడం తో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవను పోలీసులు అరెస్టు చేసి వారి కాన్వాయ్ లో పోలీస్ స్టేషన్కు తరలి వచ్చారు. అనంతపురం నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాంనగర్లో నివాసం ఉంటున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఇంటి వద్దకు అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి కూటమి ఎమ్మెల్యేలు ఎంపీలు తరలివచ్చి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును పరామర్శించారు. అనంతపూర్ నగరంలో మూడు గంటలపాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అనంతపురం నగరంలోఏ నిమిషానికి ఏమి జరుగునో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## 15 ఏళ్లుగా నిరంతర సేవా కార్యక్రమాలు..!!

– జర్నలిస్టుల పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలు

– బీటెక్.. ఎం ఎల్ టి .. ఇంటర్ విద్యార్థులకు ఆర్థిక భరోసా

నలుగురు విద్యార్థులకు 40 వేలు నగదు అందించిన గంట్ల



( నేటి శుభోదయ జులై :10 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) అక్కయ్యపాలెం జంక్షన్ విశాఖపట్నం .. జర్నలిస్టుల పిల్లలు ఉన్నత విద్యాభ్యాసంలో అద్భుతాలు సృష్టిస్తున్నారని.. దేశ విదేశాల్లో అపార ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి( ఎన్ఏజే) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు.. గురువారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్ లో ఉన్న ఒక ప్రైవేటు కార్యాలయంలో నలుగురు జర్నలిస్టుల పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి తన వంతు ప్రోత్సాహం గా 40 వేలు అందించారు.. నగరానికి చెందిన పాత్రికేయులు పిల్లా సతీష్ బాబు కుమారుడు పిల్లా సిద్ధార్థ బీటెక్ మూడో సంవత్సరం( మెకానికల్ ) విద్యాభ్యాసం సాగిస్తుండగా ప్రతి ఏటా ఫీజు నిమిత్తం గంట్ల శ్రీనుబాబు ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నారు.. ఈ ఏడాది కూడా 10 వేలు ఫీజు నిమిత్తం అందజేశారు.. అలాగే గాజువాక ప్రాంతానికి చెందిన సీనియర్ పాత్రికేయులు.. పత్రికా సంపాదకులు జాన్ వరబాబు కుమారుడు జాన్ అలెక్స్ప్రభుత్వ కృష్ణ కళాశాలలో ఎం ఎల్ టి రెండో సంవత్సరం విద్యాభ్యాసం సాగిస్తున్నారు.. అలెక్స్ కి కూడా గత ఏడాది ఫీజు 10 వేలు చెల్లించగా .. ఈ ఏడాది కూడా ఫీజు ఇతర ఖర్చులు నిమిత్తం 10 వేలు గంట్ల శ్రీనుబాబు అందజేశారు.. వీరితోపాటు ఇంటర్ విద్యాభ్యాసం సాగిస్తున్న మరో జర్నలిస్ట్ కుమారుడికి 10 వేలు ఫీజులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ కుమారుడు బీటెక్ విద్యాభ్యాసం కోసం 10 వేలు సహాయం అందించారు..ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా సుమారు 150 మంది జర్నలిస్టుల పిల్లలకు తాను సొంతంగా ఉపకార వేతనాలు అందజేయడం జరుగుతుందన్నారు.. ఈ ఏడాది కూడా సుమారు 152 మంది జర్నలిస్టులు పిల్లలకు ఉపకార వేతనాలు జూన్ 28న వి.ఎం.ఆర్.డి.ఏ చిల్డ్రన్స్ థియేటర్ లో అందజేశామన్నారు. అయితే ఉన్నత విద్యాభ్యాసం సాగిస్తున్న కొంతమంది నిరుపేద విద్యార్థులకు ప్రతి ఏటా ప్రత్యేకంగా ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తున్నట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు.. ఏడాది పొడవునా కొంతమందికైనా సహాయం అందించాలని భావించి ఇటువంటి విద్యా ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుంది అన్నారు.. అలాగే కొంతమంది జర్నలిస్టులకు అనారోగ్యం.. అత్యవసర పరిస్థితుల దృశ్య తన వంతు సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.. హుద్ హుద్ తో పాటు కరోనా సమయంలోను పెద్ద ఎత్తున తన సొంత నిధులు ఖర్చు చేసి జర్నలిస్టులతో పాటు అనాథ.. వృద్ధాశ్రమాలకు. ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు సహాయం అందజేశానన్నారు...జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి తమ వంతు పరిధి మేరకు కృషి చేయడం జరుగుతుందన్నారు.. ఇటువంటి అంశాలకు సంబంధించి యూనియన్లతో సంబంధం లేకుండా.. కుల మతాలకు తావు లేకుండా తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.. సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తాను కోరుకుంటున్నట్లు గంట్ల శ్రీనుబాబు తన ఆకాంక్ష వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు 40 వేలు మొత్తం అందించారు..

## "ఈనెల 19న ద్విపుష్కర పంచాంగం ఆవిష్కరణ

పంచాంగకర్త పళ్ళావఝుల శ్రీరామ కృష్ణ శర్మ "



తాడేపల్లిగూడెం జులై 9 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ)::: శాస్త్ర బద్ధమైన సమగ్ర పంచాంగాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ద్విపుష్కర (రజత పంచాంగము )పంచాంగం రూపొందించామని ప్రముఖ వాస్తు సిద్ధాంతి, పంచాంగ కర్త పళ్ళావఝుల శ్రీ రామకృష్ణ శర్మ తెలిపారు. స్థానిక రామారావు పేటలో వాస్తు విద్యా విజ్ఞాన కేంద్రంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో శర్మ మాట్లాడుతూ "వాస్తవ దృక్సిద్ధ ద్విపుష్కర పంచాంగం (రజత పంచాంగం)ఆవిష్కరణ కార్యక్రమాన్ని జూలై 19న, సాయంత్రం 4గంటలకు తాడేపల్లిగూడెంలో మాగంటి కల్యాణ మండపంలో నిర్వాహిస్తున్నామని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొంటాని తెలిపారు. 25 సంవత్సరాల పంచాంగాన్ని 25మంది బాలికలతో ఆవిష్కరణ చేయిస్తామని అన్నారు. బాలికల సంరక్షణ సమాజ బాధ్యతగా అవగాహన కలిగించటం కోసం 25 మంది బాలికలతో ఆవిష్కరణ చేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రం లోని ప్రముఖ పంచాంగ కర్తలు పాల్గొంటారని వివరించారు. భారతీయ సంస్కృతిలో భాగమైన పంచాంగ శ్రవణం, పఠనం తదితర అంశాలను నేటి తరానికి అవగాహన కలిగించి, సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ శ్రేయోభిలాషులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్‌లో త్రివేణి పాఠశాల విద్యార్థిని ప్రతిభ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థిని ఎం. శ్రీలక్ష్మీ ప్రసన్న ప్రతిష్ఠాత్మక యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్లో చోటు సంపాదించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపుడి వీరేంద్ర చౌదరి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వర మధురిమ కల్చరల్స్, ఖమ్మం ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన "క్లాసికల్ నైట్ ఇన్ మన ఖమ్మం" కార్యక్రమంలో 125 మంది భరతనాట్యం, కూచిపూడి నర్తకులు 30 నిమిషాల పాటు నిరవధికంగా నృత్య ప్రదర్శన ఇచ్చి ప్రపంచ రికార్డు ప్రయత్నంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల విద్యార్థిని ఎం. శ్రీలక్ష్మీ ప్రసన్న అద్భుత ప్రతిభ కనబరిచి విజయవంతంగా పాల్గొనడంతో యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ నుండి అధికారిక ప్రశంసాపత్రాన్ని అందుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు .ఈ సందర్భంగా పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ,వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## అనంతలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నివాసానికి వెళ్లిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె



అనంత పురం జూలై 09 నేటి శుభోదయ :రాష్ట్ర యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై తీవ్ర ఆరోపణలు చేసిన వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కామెంట్స్..టీడీపీ యువ నేత రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదు.ప్రజాస్వామ్యంలో విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవచ్చు కానీ, రాజకీయాల్లో నైతికవిలువలు హుందాతనం ఎంతో అవసరం.ఇలాంటి వ్యాఖ్యల వల్ల రాజకీయ నేతలపై ప్రజల్లో చులకనా భావం ఏర్పడుతుంది. ఉమ్మడి అనంత జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎంతో మంది రాజకీయ నేతలు మాజీ రాష్ట్రపతినీలం సంజీవరెడ్డి తరిమెల నాగిరెడ్డి, జెసి నాగిరెడ్డి లాంటి మేధావులు కలిగిన ఈ జిల్లాలో ఎంతో రాజకీయ విలువలతో పాలన సాగించారు. అలాంటిది ఈనాడు రాజకీయ విలువలు దిగజారే విధంగా వ్యక్తిగత వ్యాఖ్యలు ఆరోపణలు చేసుకోవడం ఎన్నటికీ మంచిది కాదు. అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాల సంస్కృతి వైసిపిదే. టీడీపీ ప్రతిపక్ష నేత చంద్రబాబును అప్పటి సీఎం జగన్ ప్రభుత్వంలో అక్రమంగా 53 రోజులు జైల్లో పెట్టించిన నీచ సంస్కృతి వైసిపిది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట. రౌడీయిజాన్ని ఫ్యాక్ష నిజాన్ని గంజాయి సంస్కృతిని పెంచి పోషించింది వైసీపీ ప్రభుత్వమే. రాష్ట్రంలో రౌడీయిజం ఫ్యాక్షన్, గంజాయి నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉక్కు పాదం.పెట్టుబడుల రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది.అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న ఏపీలో అల్లర్లు ,అలజడులు సృష్టించాలని వైసీపీ చూస్తే సీఎం చంద్రబాబు చూస్తూ ఊరుకోరు. శాంతి భద్రతల విషయంలో ఎవరున్నా ,ఎంతటి వారైనా సీఎం చంద్రబాబు ఎక్కడ రాజీపడరు.ఎస్సీ కులానికి చెందిన టిడిపి ఎమ్మెల్యే పార్టీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు పై అనుచిత వ్యాఖ్యలు సమర్ధనీయం కాదు. వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె.రాజకీయ విలువలు కోల్పోయే విధంగా నీచమైన భాషలతో చేసే వ్యాఖ్యలు భవిష్యత్ భావితరాలకు ఎలాంటి సంకేతాలను ఇస్తుందో వైసీపీ నేతలే సమాధానం చెప్పాలి.ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసం వైసీపీ నేతలు పనిచేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హితవు పలికారు.

## డిఎంహెచ్ఓ ఈ బి దేవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అనంత పురం బ్యూరో జూలై 09 నేటి శుభోదయ :వైద్య ఆరోగ్యశాఖ , జౌళి శాఖ ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలో చేనేత కార్మికులకు "ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం ను తాడిపత్రి నియోజక వర్గం ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి మరియు డిఎంహెచ్వో డాక్టర్ ఈ బి దేవి ,చేనేత శాఖ జిల్లా అధికారి పి వరప్రసాద్, జిల్లా చేనేత అభిరుద్ధి అధికారి బసవరాజు ,సందర్శించి పరిశీలించడం జరిగింది . ఈ కార్యక్రమంలో యం ఆర్ ఓ ప్రతాప్ రెడ్డి ,ఇతర మండల అధికారులు పాల్గొన్నారు. హెల్త్ క్యాంపు నందు స్పెషలిస్ట్ డాక్టర్ లు డా సతీష్ కుమార్ ఊపిరితిత్తుల వైద్యులు, డాక్టర్ తేజారెడ్డి చర్మ వ్యాధి వైద్యులు, డాక్టర్ మానస పిజీషియన్, డాక్టర్ జి పి అనిల్ కుమార్,కిళ్ళు ఎముకలు వైద్యులు,,జే వసంత,కంటివైద్య నిపుణులు, డాక్టర్ హిమబిందు,స్త్రీ వైద్య నిపుణులు, పి ఎచ్ సి వైద్యులు డా పరమేష్ , ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్ ,టెక్స్టైల్స్ అధికారులు మురళి మోహన్, శ్రీనివాసులు మొదలగుఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు . ఈ వైద్య శిబిరం నందు 266 మంది వైద్య పరీక్షలు చికిత్స లు పొందడం జరిగింది.

## 'రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేస్తాం..!'

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..:

- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, 'రుడా' ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి..

- పురుషోత్తపట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, అన్నదాతల ముఖాల్లో ఆనందం చూసే వరకు విశ్రమించనని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. గురువారం సీతానగరం మండలం, పురుషోత్తపట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కాకినాడ జిల్లా టీడీపీ ఇంచార్జ్ శ్రీ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, వాటి మరమ్మతులు, పెండింగ్ బిల్లులు మరియు నిధుల మంజూరుపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. దీనిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి , మంత్రి నారా లోకేష్కి మరియు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితంగా నియోజకవర్గంలో సాగునీటి వసతులు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే బలరామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చినందున, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా, సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సహకారంతో ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునీకరణ పనులు సరవేగంగా జరుగుతున్నాయని, రైతులకు సాగునీరు అందించడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని సంఘటన అని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు ప్రభుత్వ సహకారంతో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నామని హామీ ఇచ్చారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై సామాన్య భక్తులకే ప్రాధాన్యం
## దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్



విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయం సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, సామాన్య భక్తులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందించడమే మొదటి ప్రాధాన్యత అని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ స్పష్టం చేశారు.గురువారం ఉదయం ఇంద్రకీలాద్రిపై ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఉన్నతాధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించారు.??ఈ సందర్భంగా కమిషనర్ రామచంద్ర మోహన్ మాట్లాడుతూ రాబోయే శ్రావణ మాసం నాటికి నూతన లడ్డూ పోటు, అన్నదాన భవనాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని దేవస్థానం అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే, ఇంద్రకీలాద్రి భవిష్యత్తు అవసరాలను దృష్టి లో ఉంచుకుని రూపొందిస్తున్న 'మాస్టర్ ప్లాన్' తుది నమూనాను ఈ నెల 15 లోపు సిద్ధం చేసి తమకు సమర్పించాలని ఆదేశించారు.?క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కమిషనర్ మొదట నూతన లడ్డూ పోటు నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు ఆశించిన స్థాయిలో వేగంగా జరగకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "నేను స్వయంగా ఇన్నిసార్లు పర్యవేక్షిస్తూ, దిశానిర్దేశం చేస్తున్నా ఇంకా పనులు కొనసాగుతూనే ఉండటం ఏమిటి?" అని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని, యుద్ధప్రాతిపదికన రేయింబవళ్లు (24/7) షిఫ్టుల వారీగా పనులు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ భవనానికి వేసే రంగులు ఆహ్లాదకరంగా ఉండాలని పేర్కొంటూ రంగులు ఎంపిక చేసారు, లడ్డు పోటు ఫ్లోర్ నిర్మాణం పరిశీలన చేశారు.నిధులు, సమయం వృథా చేస్తే సహించేది లేదు అని అన్నారు.అన్నదాన భవన పరిశీలన.?అనంతరం నూతన అన్నదాన భవనాన్ని పరిశీలించిన కమిషనర్ అక్కడ జరుగుతున్న పనులలో తగినంత వేగవంతంగా జరగటం లేదని అభిప్రాయ పడ్డారు. నిర్మాణ పనులు చేసేటప్పుడు వృధా వ్యయాన్ని అరికట్టాలని సూచించారు. ఇక్కడ జరిగే ప్రతి పని భక్తులకు 100% ఉపయోగపడేలా, అత్యంత నాణ్యతతో ఉండాలి. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రావణ మాసంలో ఈ రెండు భవనాలు ప్రారంభమై భక్తుల సేవకు వినియోగపడాలని అన్నారు.రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నాటికి నూతన పోటులోనే ప్రసాదం తయారీ, నూతన భవనంలోనే అన్నప్రసాద వితరణ జరగాలి. ఇది భక్తుల సౌకర్యాలకు సంబందించిన విషయం, ఇందులో ఎలాంటి అలసత్వాన్ని సహించం" అని కమిషనర్ చెప్పారు.భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు రూపుదిద్దుకుంటున్న ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ క్రింది భాగంలో కూల్ డ్రింక్ షాపులు, క్లోక్ రూమ్, ఇతర వాణిజ్య ఏర్పాట్లు చేయడంపై కమిషనర్ తీవ్రంగా మండిపడ్డారు. దీనిపై దేవాలయ అధికారులను అక్కడికక్కడే వివరణ కోరారు. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన స్థలాల్లో ఇలాంటి వ్యాపార ఏర్పాట్లు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. "ఇంద్రకీలాద్రిపై ఉన్న ప్రతి అంగుళం స్థలం కేవలం భక్తుల అవసరాలకు, వారి సౌకర్యాలకే ఉపయోగపడాలి. అని అధికారులకు గట్టిగా హితవు పలికారు.?ఈ విస్తృతస్థాయి పర్యటనలో డిప్యూటీ ఈవో కిషోర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీమతి రమా,అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఆలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ బిఎల్ఓ లకు సహకరించండి వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- ప్రజలందరూ బిఎల్ఓ లకు సహకరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)--2026 కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలోని ఫైజర్పేట, సెంట్రల్ నియోజకవర్గంలోని అయోధ్యనగర్ లోటస్ ల్యాండ్మార్క్, తూర్పు నియోజకవర్గంలోని పటమట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. బీఎల్వోలు నిర్వహిస్తున్న విధులు, ప్రజల స్పందన, ఫారాల సేకరణ పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల్లో ప్రతిరోజూ ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి సాధిస్తుండటం అభినందనీయమని అన్నారు. అయినప్పటికీ మిగిలి ఉన్న ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో బీఎల్వోలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ వారికి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతిరోజూ ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేలా అవసరమైన మార్గనిర్దేశం చేస్తూ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్లో మరింత పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలు కూడా బీఎల్వోలు తమ ఇళ్లకు వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించాలని, వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్వో ఏ. రవీంద్రరావు, తూర్పు నియోజకవర్గ ఈఆర్వో వెన్నెల శ్రీనివాస్, బీఎల్వోలు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గత వైసిపి హయాంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు తీసుకుని ఇబ్బందుల్లో పడ్డామంటున్నా రామరాజ్య నగర్ వాసులు





రామ రాజ్య నగర్ నివాసితులకు ఎంపీ కేశినేని చిన్ని భరోసా

విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- విజయవాడలోని ఎంపీ కార్యాలయానికి రామరాజ్యనగర్ కు చెందిన 400 కుటుంబాల నివాసితులు ఎంపీ కేశినేని చిన్ని తో భేటీ అయ్యారు గత వైసిపి హయాంలో రైల్వే స్థలంలో ఇళ్లపట్టాలి కేటాయించారని మరొక రెండు నెలల్లో రైల్వే అధికారులు ఆ స్థలాలను ఖాళీ చేయమంటున్నారని తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపి చిన్ని మాట్లాడుతూ గత వైసిపి హయాంలో వైసీపీ చేసిన తప్పిదం వల్ల ఇప్పుడు 400 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు రైల్వే స్థలమని తెలిసి అలాంటి చోట 400 కుటుంబాలకు వెళ్ళ పట్టాలు ఇచ్చి వారిని దిక్కుతోచని స్థితిలో వదిలేసారని ఇప్పుడు రైల్వే అధికారులు వారిని ఖాళీ చేయమంటే ఎక్కడకు ఆ కుటుంబాలు వెళ్తాయని అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ తో జరిగే సమావేశంలో ఈ అంశాన్ని ప్రధానంగా లేవనెత్తి ఇచ్చిన స్థలాలు రద్దుచేసి వేరే చోట ఇచ్చే అవకాశం ఉంటే కనుక కచ్చితంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అందరి కుటుంబాలకు న్యాయంచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు తో కలసి ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టామని జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉంచి సాధ్యమైనంత మేరకు కుటుంబాలన్నిటికీ న్యాయం జరిగేలా చూస్తామని ఎంపీ తెలియజేశారు. ఒకవేళ కలెక్టర్ ఆమోదించి మారిస్తే మంచి చోట ఇళ్ల పట్టాలి ఇప్పించి అన్ని విధాల సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తానని భరోసానిచ్చారు. నిర్మాణ దశలో ఉన్న స్థలాలు వదిలి వెళ్ళమంటే ఎవరికైనా బాధగానే ఉంటుంది వైసిపి ఇలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కు పాల్పడింది కాబట్టే ప్రజల ఆగ్రహానికి గురైందని ఎంపీ చిన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, గొల్లపూడి గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు నూతలపాటి నారద, ఏ ఎం సి చైర్మన్ నర్రా వాసు తదితరులు పాల్గొన్నారు

## సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే 72 అడుగుల పంచముఖ వరసిద్ధి మహాగణపతి భారీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ చిన్ని



విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- భవానిపురం సితార సెంటర్ ప్రాంతంలో దుండి గణేష్ సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేసే విధంగా భారీ వినాయక విగ్రహ ఏర్పాటు భూమి పూజ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఎంపీ చిన్ని మాట్లాడుతూ ప్రతి ఏటా ఎకో ఫ్రెండ్లీ విధానంలో భారీ వినాయక విగ్రహం ఏర్పాటు చేస్తున్న దూశీడి గణేష్ సేవా సమితి వారికి ముందుగా అభినందనలు తెలియజేశారు గతంలో భారీ గణేషుడి విగ్రహాన్ని చూడాలంటే హైదరాబాదులోని ఖైరతాబాద్ వరకు వెళ్లాల్సి వచ్చేదని గత ఆరు వార్షికోత్సవాల నుండి దూండి గణేష్ సేవా సమితి వారు అత్యంత వైభవపేతంగా భారీ మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఎకో ఫ్రెండ్లీ విధానంతో విగ్రహ ఏర్పాటు విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు అన్ని అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని ఈ విధంగా ప్రతి ఇంట్లో మట్టి వినాయకుడిని ప్రతి ఒక్కరూ ప్రతిష్ట చేసుకొని వినాయక చవితి జరుపుకోవాలని ఎంపీ తెలియజేశారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందని 72 అడుగుల పంచముఖ వరసిద్ధి మహాగణపతి భారీ వినాయక విగ్రహ ఏర్పాటు విజయవాడలో చేయడం గొప్ప విషయమని ఎంపీ అన్నారు పర్యావరణహితంగా ప్రతి ఏటా ఇదే విధంగా మహాగణపతి విగ్రహాన్ని దూండి గణేష్ సేవాసమితి వారు ఏ విధంగా నిర్వహిస్తున్నారు అదేవిధంగా ప్రతి చోట ఇదే విధానం అందరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు గత ఏడాది ముఖ్యమంత్రి సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అంటే చాలా క్రమశిక్షణతో ఇక్కడ వినాయక చవితి కార్యక్రమం జరుగుతుందని ఎంపీ చిన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి గణేష్ సేవా సమితి సభ్యులు దూండి రాకేష్ గ్రంథాలయ చైర్మన్ ఎమ్మెస్ బేగ్, దూండి గణేష్ సేవ సమితి సభ్యులు ముక్తేశ్వర రావు పేర్ల రవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## లోపాలు లేని ఓటరు జాబితాకు 'సర్' దోహదం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- సర్ కార్యక్రమం ద్వారా లోపాలు లేని సరైన ఓటరు జాబితాను రూపొందించడం సాధ్యం అవుతుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.గురువారం ఉదయం తూర్పులోని 9వ డివిజన్ లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించి వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమం తీరును ఎమ్మెల్యే గద్దె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ ఓటరు జాబితాలో 2 లక్షల 98 వేలు మంది ఓటర్లు ఉన్నారని, గత నాలుగు ఎన్నికల్లో లక్షా 86 వేల మంది మాత్రమే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని చెప్పారు. కొంతమంది మరణించడం, చిరునామా మారిన వారందరి పేర్లు ఓటరు జాబితా ఉన్నాయని, ఇప్పుడు ఈ 'సర్' కార్యక్రమం నిర్వహించడం ద్వారా డివిజన్లో అసలు ఎంత మంది ఓటర్లు ఉన్నారో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఉద్యోగులు చాలా మంది మరో ప్రాంతానికి బదిలిపై వెళ్ళిన వారు ఉంటారన్నారు. మరణించిన వారి పేర్లు తొలగించి సరైన ఓటరు జాబితాను రూపొందిస్తున్నామని చెప్పారు. ఇక్కడ నుంచి మరో ప్రాంతానికి వెళ్ళిన వారు స్వచ్ఛందంగా వచ్చి వారి వివరాలను బీఎల్వోలకు తెలియజేసి పేర్లు తొలగించుకుంటే బీఎల్వోలకు పని సులభతరం అవుతుందన్నారు. నిజమైన ఓటరు జాబితాను సిద్ధం చేసి దాని ద్వారా ఓటింగ్ నిర్వహించడం ద్వారా ప్రజాభిప్రాయం స్పష్టంగా ఉంటుందని గద్దె అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రేఖ, పార్టీ నాయకులు చెన్నుపాటి గాంధీ, టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,చెన్నుపాటి క్రాంతిశీర, యలమంచలిలి దేవేంద్ర, చిలకలపూడి నరసింహారావు, పొలమూరి లక్ష్మి, రమేష్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యపై ఎమ్మెల్యే బొండా ఉమాకు వినతిపత్రం అందజేత



విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కు 16 మంది బాధిత కుటుంబాల సభ్యులు కలిసి తమ భూ సమస్యపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2004--2005 సంవత్సరాల్లో సర్వే నెం. 117/2జలో చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసి గుణదల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని, అన్ని అసలు పత్రాలు తమ వద్ద ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించారు.2023, 2026 సంవత్సరాల్లో సంబంధిత అధికారులు తమ పత్రాలను పరిశీలించి 22-ూ జాబితా నుంచి తొలగింపు ప్రక్రియలో తమ హక్కులను గుర్తించినప్పటికీ, కొందరు వ్యక్తులు నకిలీ పత్రాల ఆధారంగా తమ స్థలాలను అక్రమంగా ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కుటుంబాలు గత మూడు సంవత్సరాలుగా తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఈ స్థలాలు తప్ప తమకు వేరే ఆధారం లేదని పేర్కొంటూ జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. బొండా ఉమా సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టబద్ధంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా ఉంటారని ఆయన భరోసా కల్పించారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.10 మంది లబ్ధిదారులకు 7.68 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు 60, 62వ డివిజన్లకు చెందిన 10 మంది లబ్ధిదారులకు మొత్తం 7,68,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఫీ) చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, అర్హులైన వారికి త్వరితగతిన సహాయం అందేలా ముఖ్యమంత్రి కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని ఉమా తెలిపారు.ఎమ్మెల్యే కార్యాలయం ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా మారిందని పేర్కొంటూ, ప్రతిరోజూ వచ్చే వినతులను వెంటనే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రజల విశ్వాసమే తనకు అతిపెద్ద బలమని అన్నారు. ప్రజలకు సేవ చేయడం పదవితో వచ్చే హక్కు కాదని, అది ఒక బాధ్యత అని స్పష్టం చేశారు.సెంట్రల్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు 550 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, గుణదల రైల్వే గేట్ వద్ద రూ.98.68 కోట్ల ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభం కావడం చారిత్రాత్మక ముందడుగని ఉమా పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని, రానున్న రోజుల్లో మరింత వేగంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, పైడి శ్రీను, జలకం రాజా, కంచి ధనశేఖర్, కంచేటి నాగరాజు, బుగత శ్రీరాములు,బేవర నారాయణ, జటాధర్, వాం= తదితరులు పాల్గొన్నారు.

## 'నియోజకవర్గంలో పది వేల మందితో పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలు ఏర్పాటు..!'

- ఘనంగా కోరుకొండలో స్వర్గీయ వై.ఎస్.ఆర్. జయంతి వేడుకలు..!

మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం - భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన పార్టీ శ్రేణులు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను రాజానగరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని కోరుకొండలోని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంటి వద్ద యువజన విభాగం మండల శాఖ నూతన అధ్యక్షులు, కోటి ఎంపీటీసీ సభ్యులు గట్టి వీరప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది వైఎస్సార్ యువత రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో జక్కంపూడి రాజా భారీ కేక్ కట్ చేసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో జక్కంపూడి రాజా మాట్లాడుతూ.. పేదవాడికి మేలు జరగాలన్న ఆలోచనతో ఐదేళ్ల ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో 500 ఏళ్లలో చేయలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ఆయన పథకాలు, పరిపాలన దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయన భౌతికంగా లేకపోవడంతో రాష్ట్రాన్ని విడదీసి గాలికి వదిలేశారని ఆరోపించారు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అరికట్టారని, శాంతిభద్రతలతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఐదేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. 2029లో మళ్లీ జగనన్న పాలన తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పది వేల మందితో పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. రానున్న రోజుల్లో అధికార కూటమి పార్టీల వైఫల్యాలను ఎండగడతామని, ఆ కూటమికి కౌంట్డౌన్ ప్రారంభమవుతుందని జోస్యం చెప్పారు. ఈసందర్భంగా జక్కంపూడి రాజా రక్త దానం చేశారు.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి దుర్గారావు, పార్టీ నాయకులు బొరుసు బద్రి, అడబాల జగదీష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు దాసరి ఏసుబాబు, కళ్యాణం రాంబాబు, గనేశుల పోశయ్య, చీంద్రిమ్ శ్రీహరివర్మ, పెదపాటి రమేష్ డాక్టర్ బాబు, యడ్ల గంగ సురేష్, బొండాడ చందు, కోడూరి సత్తిరెడ్డి, నందూరి నాగేశ్వరరావు (టింబర్), అడపా కుమార్, వుల్లి గణ తదితరులు పాల్గొన్నారు.

## 9వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ యూత్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల

కార్యక్రమంలో పాల్గొన్న కేశినేని చిన్ని,

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య



విజయవాడ, జూలై 9 (నేటి శుభోదయ):- తూర్పు నియోజకవర్గం లోని పటమట హై స్కూల్ లో 9వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ యూత్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ ముందుగా పోటీలలో పాల్గొన్న బాల బాలికలకు అభినందనలు తెలియజేశారు. ఇంత అత్యద్భుతంగా పోటీలు నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను సైతం అభినందించారు. దేశంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడలలో బాస్కెట్బాల్ ఒకటని ఈ పోటీలు రోజుకు 20 మ్యాచ్లు జరుగుతున్నాయని నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు ప్రతి ఒక్క జట్టు కష్టపడి విజయం సాధించి కప్పు గెలవాలని ఎంపీ చిన్ని ఆకాంక్షించారు అనంతరం ప్రతి టీం సభ్యులతో ఎంపీ చిన్ని కరచాలనం చేస్తూ మాట్లాడారు భవిష్యత్తులో మరిన్ని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు విజయవాడ వేదిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోస్, సెక్రటరీ రాజ్ కుమార్, స్టేట్ బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ చక్రవర్తి టెక్నికల్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు పటమట హై స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ యలమంచిలి రవి తదితరులు పాల్గొన్నారు

# మాజీమంత్రి ఉషశ్రీ ని అడ్డుకున్న పోలీసులు
# రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన ఉషశ్రీ



పెనుకొండ, : పెనుకొండ నుండి రాప్తాడు కు బయలుదేరిన మాజీ మంత్రి ఉషశ్రీని పోలీసులు పెనుకొండ సమీపంలో సాయి గీత ఫంక్షన్ హాల్ వద్ద ఉషశ్రీ ని పోలీసులు అడ్డుకున్నారు. వైసిపి చలో రాప్తాడు పిలుపుమేరకు రాప్తాడు కు వెళ్లేందుకు అనుమతి లేదని అందుకు పోలీసులకు సహకరించాలని పెనుకొండ ఎస్సై ఉషశ్రీని కోరారు. దీంతో ఆమె ఆగ్రహించి రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. తమకు రాప్తాడు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.తమను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకు మద్దతుగా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల, రొద్దం, పరిగి, సోమందేపల్లి, పెనుకొండ నుండి కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపులో తెచ్చేందుకు ఎంత ప్రయత్నించినా కాకపోవడంతో ఉషశ్రీ కానువాయిని పోలీసు బంధాబస్తో నడుమ వినుకొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు. పోలీస్ స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చేపట్టారు.



# చలో రాప్తాడు పై అప్రమత్తమైన
# పోలీసులు పలుచోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు



పెనుకొండ, : వైసీపీ ఇచ్చిన ఛలో రాప్తాడు పిలుపు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పలు కీలక ప్రాంతాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. గుంపులుగా చేరిన వారిని చెదరగొడుతూ శాంతిభద్రతలు కాపాడుతున్నారు. సోమందేపల్లిలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. రాప్తాడు వైపు వెళ్లే వాహనాలను ఆపి పరిశీలిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.శాంతిభద్రతల దృష్ట్యా ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారుల సూచనలు పాటించాలని పోలీసులు కోరుచున్నారు.




# సిపిఐ శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల




సోమందేపల్లి, : భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల 27, 28, 29 తేదీల్లో లేపాక్షి మండల కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమందేపల్లి సీపీఐ పార్టీ కార్యాలయంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణా శిబిరంలో సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, మేధావులు పాల్గొని వివిధ రాజకీయ, సామాజిక అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, మండల కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా తరగతులను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని కోరారు.

# శెట్టూరు ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ సభ్యుల పర్యటన



శెట్టూరు,:శెట్టూరు మండలంలోని ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ (గ్రావీ నాఎ=×) కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా ఏఎంఓ వేణుగోపాల్ గురువారం పర్యటించారు. ఆయనతో పాటు ఎంఈఓ-1 శ్రీధర్, ఎంఈఓ-2 వాణిదేవి పాఠశాలను సందర్శించి పీఎం శ్రీ పథకం కింద కల్పించిన సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సైన్స్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఒకేషనల్ విద్యలో భాగంగా ఏర్పాటు చేసిన ఐటీ, ఎలక్ట్రానిక్స్ ల్యాబ్‌లు, క్రీడా సామగ్రిని పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న శిక్షణ, బోధన విధానాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు, ట్రైనర్లకు పలు సూచనలు చేశారు.గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో పాఠశాల అగ్రస్థానంలో నిలవడంపై ప్రిన్సిపల్ హనుమాయమ్మతో పాటు ఉపాధ్యాయులను జిల్లా ఏఎంఓ వేణుగోపాల్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, నిర్వహణపై అవసరమైన సూచనలు చేశారు.పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, మౌలిక వసతులు, పీఎం శ్రీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రిన్సిపల్ హనుమాయమ్మ అధికారులకు వివరించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, సౌకర్యాలపై అధికారులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ వేణుగోపాల్, ప్రిన్సిపల్ హనుమాయమ్మ, ఎంఈఓ-1 శ్రీధర్, ఎంఈఓ-2 వాణిదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అశాంతిని
# సృష్టించే వారిని తరిమి కొట్టాలి : ఎమ్మెల్యే కాలవ





: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ సమాజంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించే వారిని ప్రజలే తరిమి కొట్టాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గుమ్మఘట్ట మండలం బేలోడు గ్రామంలో గురువారం నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ, వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే కుట్రపూరిత శక్తులకు వారు అండగా నిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆపార్టీ నాయకులు పదేపదే అధికార పార్టీ నేతలపై బురద చల్లుతూ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు హిందూ దేవతలు, సంప్రదాయాలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘవిద్రోహ శక్తులకు వత్తాసు పలికే ఇలాంటి నేతలకు తగిన బుద్ధి చెప్పకపోతే మళ్లీ మళ్లీ నిరాధారమైన ఆరోపణలను చేస్తూనే ఉంటారని తెలియజేశారు. అధికారంలో ఉన్న తాము ఏదైనా చేస్తే... అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేశారని అబాండాలు వేస్తారన్నారు. అదే ప్రజలు ఒకసారి తిరగబడితే మళ్లీ మన జోలికి రారని సూచించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేసే వారికి మీరే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల ఆదరణ, ఆశీస్సులే కూటమి ప్రభుత్వానికి అతిపెద్ద బలమని, ప్రజల మద్దతు ఉన్నంతకాలం రాష్ట్ర అభివృద్ధిని ఏ శక్తి అడ్డుకోలేదని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను అన్ని స్థానాల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రైతుల హక్కులను హరించే విధంగా వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే చీకటి చట్టాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేయడం జరిగిందన్నారు. భూ యజమానికి తన సొంత పొలంపై సర్వ హక్కులు కల్పిస్తూ మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతుల ఫొటోతో పాటు రాజముద్ర కలిగిన ఈ పాస్‌పుస్తకాలు భూ యాజమాన్యానికి మరింత భరోసా కల్పిస్తాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలువ సన్నన్న, యూనిట్ ఇంఛార్జి బేలోడు సంజీవ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ధానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కురుబ గిరిమల్లప్ప, తాళ్లకేర వెంకటేశులు, మాజీ సర్పంచ్ నాగరాజు, సత్యనారాయణ,కాలువ నాగరాజు,రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేయాలి
# బత్తలపల్లిలో ఎస్ఐఆర్ సర్వేను
# పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్



బత్తలపల్లి:కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల కేంద్రం బత్తలపల్లిలో తహసీల్దార్ ఈశ్వర్ ప్రసాద్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి బీఎల్‌వోలు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల గురించి ఆరా తీసి, వాటిని పూర్తి వివరాలతో నింపి వెంటనే సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఈ నెల 14వ తేదీలోపు ఎస్ఐఆర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. బత్తలపల్లి మండలంలో డిజిటలైజేషన్ శాతం తక్కువగా నమోదవడంతో ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు.సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా నమోదు చేసి, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు బీఎల్‌వోలు కృషి చేయాలని సూచించారు. అలాగే గడువులోపు డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్వైజర్ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగులో రైతులు అధికారుల సూచనలు పాటించాలి

బత్తలపల్లి,:ఖరీఫ్ సీజన్‌లో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, జాగ్రత్తలను తప్పనిసరిగా



పాటించాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రామసుబ్బయ్య సూచించారు.గురువారం పోట్లమర్రి గ్రామంలో రైతులకు వివిధ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్, జూలై నెలలు వేరుశనగ, కంది, ఆముదం, మొక్కజొన్న, వరి సాగుకు అనుకూలమని తెలిపారు. బెట్ట ప్రభావం తగ్గించేందుకు పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయాలని, కలుపు నివారణతో పాటు నీటి సౌకర్యం ఉంటే ఒక తడి నీరు అందించాలని సూచించారు.కార్యక్రమంలో ఏడీఏ శైలకుమారి, మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, ఏఈఓ శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ అధికారి రాధాకృష్ణ, రైతులు పాల్గొన్నారు

## దంపెట్ల క్రాస్‌లో యువకుడి

# అనుమానాస్పద మృతి.. ప్రమాదమా, హత్యా?
## మధ్యప్రదేశ్‌కు చెందిన కార్మికుడు మృతి



బత్తలపల్లి,:మండలంలోని దంపెట్ల క్రాస్ సమీపంలోని చిత్రావతి నది వద్ద మధ్యప్రదేశ్‌కు చెందిన యువకుడు అమిత్ సింగ్ (22) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇది రోడ్డు ప్రమాదమా, లేక హత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఓబుళాపురం గ్రామం సమీపంలోని గనిలో గత ఎనిమిది నెలలుగా అమిత్ సింగ్, ముఖేష్ సింగ్‌తో పాటు మరికొందరు కార్మికులు పనిచేస్తున్నారు. బుధవారం రాత్రి వీరిద్దరూ మద్యం సేవించేందుకు జాతీయ రహదారిపై ఉన్న బెల్ట్ దుకాణానికి వెళ్లినట్లు సమాచారం. గురువారం తెల్లవారుజామున అమిత్ సింగ్ తీవ్ర గాయాలతో రోడ్డుపై కనిపించగా, స్థానికులు ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.అయితే ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గని నుంచి సంఘటన స్థలం వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉండటంతో వారు ఎలా అక్కడికి చేరుకున్నారనే అంశంపై పోలీసులు విచారణ చేపట్టారు. అమిత్ సింగ్‌తో ఉన్న ముఖేష్ సింగ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. సీసీటీవీ ఫుటేజీలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.మృతుడికి నెల రోజుల క్రితమే వివాహం జరిగినట్లు తెలిసింది. గని యాజమాన్యం కార్మికుల వివరాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు సమాచారం. ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# షిర్డీ సాయి ఆలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్..!
## పరిశీలన అనంతరం అభ్యంతరం లేదన్న ఐసీడీఎస్ ఆర్జేడీ

బత్తలపలి ్ల, :బత్తలపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న షిర్డీ సాయి ఆలయాన్ని ఐసీడీఎస్ రీజినల్ డైరెక్టర్ మనోరంజని గురువారం పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి అందిన ఫిర్యాదు నేపథ్యంలో క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించిన ఆమె, అంగన్‌వాడీ కేంద్రానికి ఎలాంటి ఇబ్బంది లేదని సిబ్బందిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమైన ఆర్జేడీ, నిర్మాణ స్థలం యాజమాన్యం, రెవెన్యూ శాఖ అనుమతులు తదితర అంశాలపై వివరాలు సేకరించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆ స్థలం కాశీం స్వామికి చెందినదేనని, తహసీల్దార్ కేటాయించిన అనంతరం దాతల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు కమిటీ సభ్యులు వివరించారు.అంగన్‌వాడీ కేంద్రానికి రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఆర్జేడీ సూచించగా, ఆలయ కమిటీ సభ్యులు అంగీకారం తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల హాజరు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. తర్వాత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో సరస్వతి, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# విద్యార్థి శక్తికి మార్గదర్శిగా ఏబీవీపీ: హరీష్ బాబు

ధర్మవరం,: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ధర్మవరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ సర్కిల్ నుంచి గాంధీనగర్ వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. పూర్వ రాష్ట్ర ఏబీవీపీ విద్యార్థి నాయకుడు, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఏబీవీపీ 1949లో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగిందని, దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తోందని హరీష్ బాబు పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థ బలోపేతం, జాతీయ చైతన్యం, సామాజిక బాధ్యతల పెంపుదలలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్రను బలోపేతం చేయడంలో ఈ సంస్థ విశేష కృషి చేస్తోందని కొనియాడారు.అనంతరం ఏబీవీపీ జెండాకు వందనం చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ ఏబీవీపీ నాయకులు బిల్లే రవి, మురళి గౌడ్, శంకర చంద్ర, జిల్లా కన్వీనర్ గిరి వాల్మీకి, నగర కార్యదర్శి శివ, బీజేపీ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, ప్రకాష్ గౌడ్, జూటూరు వెంకటేష్, నారా కొండయ్య చౌదరి, ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తోపుదుర్తిపై ఎం.ఎస్. రాజు తీవ్ర విమర్శలు..
# ఆరోపణలు నిరూపించాలని సవాల్



అనంతపురం,: మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు గురువారం అనంతపురంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. తనకు రూ.7 కోట్ల విల్లా, బెంగళూరులో ఆస్తులు ఉన్నాయని, మంత్రి నారా లోకేష్‌కు బినామీ అని తోపుదుర్తి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఎం.ఎస్. రాజు అన్నారు. వాటిని నిరూపించకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పార్టీ నాయకత్వంపై చేసిన వ్యాఖ్యలకు స్పందించడం తన బాధ్యతేనని చెప్పారు. తాను రెడ్డి సామాజికవర్గాన్ని ఎక్కడా కించపరచలేదని, ఆ వర్గానికి చెందిన అనేక మంది తనకు సన్నిహితులని స్పష్టం చేశారు. అయితే తనపై చేసిన వ్యాఖ్యలు కుల అహంకారంతో కూడుకున్నవని ఆరోపించారు. తన రాజకీయ జీవితంలో దౌర్జన్యాలు, భూకబ్జాలు, హత్యా రాజకీయాలకు చోటు లేదని పేర్కొన్నారు. తోపుదుర్తి కుటుంబ సభ్యులపై గతంలో నమోదైన కేసులు, ఆస్తుల వ్యవహారాలను ప్రస్తావిస్తూ పలు ఆరోపణలు చేసిన ఎం.ఎస్. రాజు, తన ఆస్తులు--తోపుదుర్తి ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. అలాగే "అమ్మ డైరీ" వ్యవహారంపైనా విమర్శలు చేశారు. టీడీపీలో తనకు లభించిన పదవులు పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని, తాను "పసుపు సైనికుడిని" అని గర్వంగా చెప్పుకుంటానని ఎం.ఎస్. రాజు పేర్కొన్నారు. తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని రాజకీయంగా ఎదుర్కొంటానని హెచ్చరించారు.

### ఎమ్మెస్ రాజుకు అండగా అమిలినేని
## తోపుదుర్తి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.. లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు



అనంతపురం,: మడకశిర ఎమ్మెల్యే, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు ఎమ్మెస్ రాజుపై వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ధర్మవరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గురువారం అనంతపురంలోని ఎమ్మెస్ రాజు నివాసానికి వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై నిరాధార ఆరోపణలు చేయడమే కాకుండా, వాటిని ఖండించిన ఎమ్మెస్ రాజుపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం రాజకీయ విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు, కుల వ్యాఖ్యలు, రెచ్చగొట్టే ధోరణి సమంజసం కాదని పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజకీయ విలువలకు పేరున్న నాయకుల సంప్రదాయాన్ని కొందరు దిగజారుస్తున్నారని ఆయన విమర్శించారు. చౌకబారు రాజకీయాలు చేసే నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకు పెద్దపీట వేస్తుంటే, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉద్రిక్తతలు సృష్టించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే అమిలినేని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డికి ఉపాధ్యాయ జేఏసీ వినతి..





ఎమ్మిగనూరు: జులై 10. : ఉపాధ్యాయులు సుదీర్ఘకాలం గా ఎదుర్కొంటున్న పలు సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ ఎమ్మిగనూరు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు స్థానిక ఆర్అండ్బి అతిథి గృహంలో ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ ప్రధాన డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ,పీఆర్సీ,డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.వీటితో పాటు కొత్త పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని,హెల్త్ కార్డుల వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని,ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు.ఉపాధ్యాయుల వినతులపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.విద్యావ్యవస్థకు ఉపాధ్యాయులే వెన్నెముక అని కొనియాడిన ఆయన,వారి న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యారంగ బలోపేతంతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు జేఏసీ అధ్యక్షుడు మద్దిలేటి,ప్రధాన కార్యదర్శి దావీదు,జేఏసీ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలు,గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర రెడ్డి..





ఎమ్మిగనూరు :జులై 10.: మొదటగా హాలహర్వి గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు కుమారుడి వివాహ వేడుక కు ,అనంతరం కే.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు మాదిగ భతకన్న కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ,శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మిగనూరు పట్టణం పెద్దబావి,లక్ష్మీపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు,ఇబ్రహీంపురం గ్రామవాసి రుక్మన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు, కుటుంబ సభ్యులు,అభిమానులు పాల్గొన్నారు.

## పట్టణంలో మునిసిపల్ కమీషనర్ పారిశుధ్య పనులు పరిశీలన..



ఎమ్మిగనూరు:జులై 10: ఎమ్మిగనూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో మునిసిపల్ కమీషనర్ ఎన్.గంగిరెడ్డి పారిశుధ్య పనులు పరిశీలించారు.మిలిటరీ కాలనీ నందు నిర్మించిన పలు డ్రైన్ లను అలాగే రూ.80 లక్షలతో ఎక్స్టెన్షన్ డ్రైన్ కు వర్క్ ఆర్డరు ఇవ్వడము జరిగింది.అలాగే ప్రస్తుత డ్రైన్ ల యందు బ్లాకు లు లేకుండా క్లియర్ చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.మురుగునీరు ఫ్లో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది.



## డాక్టర్ మల్లికార్జున జన్మదిన వేడుకలు..!



ఎమ్మిగనూరు :జులై 10 : చేసే ప్రతి చికిత్సలోనూ మానవత్వం చూపిస్తూ,రోగుల పాలిట సంజీవనిలా నిలుస్తున్న డాక్టర్ మల్లికార్జున జన్మదిన వేడుకలు నేడు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయనకు అక్షర రూపంలో అభినందనల మాలలు ఇక్కడ సమర్పిస్తున్నాము.- కరుణ కురిపించే హృదయమా...- ప్రాణం పోసే దైవానికి ప్రతిరూపమా,- రోగం హరించే మీ హస్తం అమృత భాండమా!- చిరునవ్వుతోనే సగం బాధను మాయం చేసే, - మీ సేవా గుణానికి ఇవే మా అక్షర నీరాజనాలు! - అలుపెరుగని మీ వైద్య ప్రయాణంలో, - ప్రతి అడుగూ సమాజానికి ఒక వరం. - నిండు నూరేళ్లు మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, - మనసారా కోరుకుంటోంది ఈ లోకం..! ఈ జన్మదినోత్సవం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా,పలు సేవా కార్యక్రమాలతో అర్థవంతంగా సాగింది. సహచర వైద్యులు,ఆత్మీయులు,వైద్యశాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ మల్లికార్జునకి కేక్ తినిపించి,పుష్పగుచ్ఛాలతో తమ కృతజ్ఞతలను,శుభాకాంక్షలను తెలియజేశారు.మరిన్ని పుట్టినరోజులు ఇలాగే జరుపుకుంటూ,సమాజానికి మరిన్ని సేవలు అందించాలని అందరూ ఆకాంక్షించారు.కార్యక్రమంలో పట్టణ వైద్యులు బాలాజీ,వెంకటేశ్వర్లు,కళ్యాణ్ చక్రవర్తి,పట్టణ రాజకీయ ప్రముఖులు కేఆర్ నటరాజారెడ్డి,జగదీశ్,మధు రెడ్డి,టీచర్ నాగన్న,ఆపిల్ ల్యాబ్ అధినేత భీరప్ప,ఫిజియో థెరపిస్ట్ సత్యన్న,హాస్పిటల్ మేనేజర్ నరసింహులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి విద్యుత్తు సరఫరాలో మార్పులు



తుగ్గలి, జూలై 9 : మండలంలో వ్యవసాయ రంగానికి సంబంధించి విద్యుత్ సరఫరా పని వేళల్లో ప్రస్తుత పరిస్థితులను బట్టి ఆగస్టు మాసం వరకు కొన్ని మార్పులు చేసినట్లు ఆ శాఖ ఏఈ సుజాత గురువారం పాత్రికేయులకు ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇకపై ప్రతిరోజు తెల్లవారుజామున 3గంటల నుంచి ఉదయం 9గంటల వరకు మొదటి విడత అలాగే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రెండవ విడత విద్యుత్ సరఫరా ఉంటుందని మొత్తం మీద రైతులకు పగటిపూట రెండు దశల్లో వ్యవసాయ రంగానికి సంబంధించి 9గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. అయితే ఆగస్టు తర్వాత యధావిధిగా పాత పద్ధతిలోనే రైతులకు విద్యుత్ సరఫరా పనివేళల సమయాన్ని మారుస్తామని అంతవరకు రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు.

## జెడ్పీ హైస్కూల్లో టీవీ ధ్వంసం



తుగ్గలి, జూలై 9: మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆ పాఠశాల తరగతి గదిలో ఉన్న టీవీపైకి రాళ్లు విసిరి ధ్వంసం చేసినట్లు ఆ పాఠశాల హెచ్ఎం ఆగస్టీన్ గురువారం తుగ్గలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు ఇందుకు సంబంధించి పాత్రికేయులకు ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఒక పాఠశాల తరగతి గదిలో ఉన్న టీవీని ఇలా రాళ్లతో ధ్వంశం చేయడం పట్ల ఆ పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంతటి దుశ్చర్యకు పాల్పడిన నిందితులు ఎవరైనా సరే అలాంటి వారిపై కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

## రాతనలో ఉపాధి పనులు తనిఖీ



తుగ్గలి, జూలై 9 : మండల పరిధిలోని రాతన గ్రామంలో జరుగుతున్న వీబీ-జీ-రామ్-జీ ఉపాధి పనులను గురువారం ఏపీవో రామకృష్ణ తనిఖీ చేసిన అనంతరం అక్కడ ఉన్న కూలీల సంఖ్యను మస్టర్ల వెరిఫికేషన్ పరిశీలిం చారు. ఈసందర్భంగా ఏపీఓ రామకృష్ణ మాట్లాడుతూ ఇకపై ఉపాధి పని దినాలను 125 రోజులు పెంచడం జరిగిందని పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో చేపట్టాలని వ్యవసాయ రైతు కూలీలకు ఉపాధి సిబ్బందికి సూచించారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కావాలని కూలీలు డిమాండ్ అందజేస్తే వెంటనే వారికి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి..

- ఎపిటీఎఫ్ 1938రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు..



గోనెగండ్ల:జులై 10. : ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఇప్పుడు టెట్ రాయలనడం సమంజసం కాదని దీని వల్ల బోధనకు ఆటంకం కలుగుతుందని,తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్యం పై వత్తిడి తెచ్చి విద్యా హక్కుచట్టాన్ని సవరించాలని,అలాగే కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను వెంటనే ఇవ్వాలని పిఆర్సీ కమిషన్ వేయాలని పలు డిమాండ్లతో ఈ నెల 14 తారీఖున ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట పికెటింగ్,ర్యాలీ ఉంటుందని ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొనాలని,సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జెడ్.పి.హెచ్.ఎస్ గోనెగండ్ల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మయ్య,షఫీ,రాజేష్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణంసిబ్బంది పాల్గొన్నారు

## గూడూరు మండల ఎంఈఓ సునీలమ్మ డిసిపిఓ శారద లను సస్పెండ్ చేయాలి..!



కర్నూలు:జులై 10: సునీలమ్మ ను కర్నూలు డి.సి.పి.ఓ శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి డిమాండ్ చేశారు.స్థానిక కలెక్టరు కార్యాలయం ఎదుట మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన నిరసన ధర్నాలో మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి,రాయలసీమ విద్యార్థి సంఘాల నాయకులు రవికుమార్,రంగముని నాయుడు,బిసి జనసభ నాయకులు శేషఫణి, మైనార్టీ నాయకులు ఎక్బాల్ భాష, పద్మశాలి సంఘం నాయకులు మాకం నాగరాజు,బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు సతీష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ గూడూరు మండలం బూడిదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టాల్సింది పోయి వాటిని సమర్థిస్తూ,ఉపాధ్యాయులు చేసిన తప్పులు కరెక్ట్ అని తప్పుడు సమాచారం ఇచ్చిన గూడూరు మండల విద్యాశాఖ అధికారి సునీలమ్మ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై 27.4.2026వ తేదీన పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన నేటివరకు ఎలాంటి చర్యలు లేవు.అంటే విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న ఉపాధ్యాయులను వారిని సమర్థిస్తున్న ఎంఈఓ సునీలమ్మ చర్యలను కర్నూలు డీఈఓ,జిల్లా కలెక్టరు సమర్థిస్తున్నారా ? అని ప్రశ్నించారు.అలాగే బాల్య వివాహాలను మైనర్ బాలికల వివాహాలను ప్రోత్సహిస్తున్న జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి వైఖరి వల్ల ఆడపిల్లలు చదువుకు దూరమవుతున్నారని,ఆడపిల్లలను చదవనిద్దాం ఆడపిల్లలను ఎదగనిద్దాం అన్నది ఆచరణలో అమలు కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గత పదిహేను రోజుల క్రితం ఓర్వకల్లు మండలం గుడుంబాయి తండాలో మైనర్ బాలిక వివాహాన్ని సమర్థిస్తూ స్టేట్మెంట్ ఇచ్చిన డిసిపిఓ శారద వైఖరిపై కూడా జిల్లా కలెక్టరు ఎలాంటి చర్యలు చేపట్టకుండా మౌనంగా వుండటంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. బూడిదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను గూడూరూ ఎంఈఓ సునీలమ్మ,డిసిపిఓ లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లాలో జరిగిన ఈ రెండు సంఘటనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు వగ్గ ఈరమ్మ,నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కటికె భాను,ఆదోని డివిజన్ అధ్యక్షురాలు ఎలీశమ్మ ,ఉపాధ్యక్షులు హుస్సేన్ బీ,ఆకుతోట పద్మావతి,పాలెం రాధ,పత్తికొండ నియోజకవర్గ కన్వీనర్ కృష్ణవేణి,కమ్మర లక్ష్మీ,సింధూ,మరియమ్మ,తాటికొండ సుంకమ్మ,షేకూన్ బి,రంగమ్మ,ఖాసింబీ ,అమీనా,ఖాజాబీ, వెంకటలక్ష్మి,కొత్తపల్లె సుజాత,లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో 11,12 తేదీల్లో ఎస్ఐఆర్ స్పెషల్ క్యాంపెయిన్..!

## - 14వ తేదీ లోపు ఎన్యుమరేషన్ పూర్తి చేయాలి..

### - తహశీల్దారు రాజేశ్వరి..!



గోనెగండ్ల :జూలై 10.:ఎస్ఐఆర్ -- 2026 ప్రక్రియలో భాగంగా గోనెగండ్ల మండలంలో 11,12 వ తేదీలలోరెండు రోజులు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించనున్నట్లు తహశీల్దారు రాజేశ్వరి తెలిపారు.ప్రస్తుతం మండలంలో సుమారు 81% ఎన్యుమరేషన్ పూర్తయిందని,ఇంకా 19% మంది ఫారమ్స్ సమర్పించలేదని వెల్లడించారు.పట్టణాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు,ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఇప్పటివరకు ఎన్యుమరేషన్ చేయించుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.తమ ఎన్యుమరేషన్ ఫారమ్స్ ను సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు.ఈ నెల 14వ తేదీతో ఎస్ఐఆర్ -- 2026 ప్రక్రియ ముగుస్తుందన,కావున గోనెగండ్ల మండల ప్రజలందరూ అధికారులకు సహకరించి ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని తహశీల్దారు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ నాయకుడుకు పరామర్శ

### ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి అండగా ఉంటారు..టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు .భాస్కర్ల చంద్రశేఖర్ !!





ఎమ్మిగనూరు : జూలై : 9 : - ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన నందవరం మండలం నది కైరవాడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు క్లస్టర్ కన్వీనర్ కురువ వీరేష్ ని వారి నివాసంలో వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ భాస్కర్ల చంద్రశేఖర్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ.. అవసరమైన వైద్య సహాయంతో పాటు పార్టీ తరఫున, వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందవరం సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, మార్కెట్ యార్డు డైరెక్టర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే పాలన

## 'డయల్ యువర్ ఎమ్మెల్యే'తో సమస్యలను పరిష్కరిస్తున్న

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు!

### నేరుగా ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడే అవకాశం

### బాపట్ల నియోజకవర్గంలో పారదర్శక పాలనకు శ్రీకారం!




బాపట్ల, జూలై 09 ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా ఎమ్మెల్యేతోనే మాట్లాడే అద్భుతమైన అవకాశం బాపట్ల ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు ఫోన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా తాగునీటి ఎద్దడి, వీధి దీపాల నిర్వహణ, కాలువల పూడిక తీత, పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి అంశాలపై వచ్చిన విజ్ఞప్తులకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్యను విన్న వెంటనే, సంబంధిత శాఖల అధికారులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం విశేషం. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను కూడా సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. "ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధిగా వారికి అందుబాటులో ఉండటం నా ప్రథమ కర్తవ్యం. కార్యాలయానికి వచ్చే అవకాశం లేని సామాన్యులు కూడా ఫోన్ ద్వారా తమ కష్టాలను నాతో పంచుకోవాలనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాను. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ప్రజలతో నేను నిరంతరం మమేకమై ఉండటానికి ఏర్పాటు చేసుకున్న ఒక వారధి. అధికారులు కూడా ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని, తక్షణమే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేస్తున్నాను," అని ఉద్ఘాటించారు. ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ ఎత్తి సమస్యలు వినడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతాల్లో ఉన్న చిన్నపాటి సమస్యలు కూడా ఎమ్మెల్యే స్థాయి వరకు వెళ్లడం, వెంటనే పరిష్కారం కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా నిర్వహిస్తామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి విజ్ఞప్తిని బాధ్యతగా తీసుకుంటామని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. బాపట్ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే అమర్ కు ఆహ్వానం



పలమనేరు జూలై 9:తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ప్రతి నెల నియోజకవర్గాల వారీగా రోటేషన్ పద్దతిలో నియోజకవర్గ శాసన సభ్యులు, ఇంచార్జ్ లు నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశా నికి విచ్చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పూతలపట్టు శాసన సభ్యులు మురళీ మోహన్ గురు వారం ఆహ్వానించారు. ఆ మేరకు పూతలపట్టు నియోజకవర్గ ముఖ్య నేతలతో కలసి పలమనేరు తెలుసు దేశం పార్టీ కార్యాలయంలో అమరనాథ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి ఈ దఫా తన నియోజకవర్గంలో నిర్వహించునున్న ఆత్మీయ సమావేశానికి రావాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేను శాలువకప్పి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు. సంస్థాగత సమన్వయాన్ని బలోపేతం చేయడం, కమ్యూనికేషన్ ను మెరుగుపరచడం, క్షేత్ర స్థాయి రాజకీయ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు పార్టీ కేటాయించిన కార్యక్రమాలు, కార్యాచరణ పై చర్చించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం. అందులో భాగంగా ఈ నెలలో పూతలపట్టులో ఈ సమావేశం నిర్వహించునున్నారు... ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ నాయకులు దొరబాబు, హరిబాబు నాయుడు, నేతాజీ, ధరణి, నరేష్ తదితరులున్నారు.

# నేటి పాత స్మార్ట్‌ఫోన్లే... రేపటి ఫైటర్ జెట్లు!

## ఫోన్ల నుంచి అరుదైన మూలకాల వెలికితీతకు యత్నాలు

కొత్త ఫోన్ కొనగానే పాతదానిని చెత్త ఫోన్ అంటూ చెత్తబుట్టలో పడేయడం చాలామందికి అలవాటు. కానీ ఆ పాత ఫోన్‌లో 'రేర్ ఎర్త్ ఎలిమెంట్స్'గా పిలిచే అత్యంత విలువైన భూ అయస్కాంత మూలకాలు అత్యంత సూక్ష్మపరిమాణంలో ఉంటాయి. వాటిని విదేశాల నుంచి వేలాది కోట్లు వెచ్చించి దిగుమతి చేసుకునే బదులు ఈ పాత ఫోన్ల నుంచే సంగ్రహిస్తే? కేంద్రం ఇప్పుడు సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేస్తోంది. తద్వారా లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుందని భావిస్తోంది! "టన్ను ముడిఖనిజం నుంచి కేవలం ఒకట్రెండు కిలోల కోబాల్ట్ మాత్రమే తీయగలం. అదే టన్ను పాత బ్యాటరీల నుంచి ఏకంగా 50 నుంచి 80 కేజీల దాకా సమీకరించవచ్చు. పైగా ముడిఖనిజ కోబాల్ట్ కంటే ఇది 40 ఎక్కువ గాఢత కలిగి ఉంటుంది" అని గ్రేటర్ నోయిడా కేంద్రంగా పనిచేసే లిథియం--అయాన్ బ్యాటరీ తయారీ సంస్థ 'లోహం' రీసైక్లింగ్ హెడ్ సయ్యద్ గజన్‌ఫర్ అబ్బాస్ సాఫ్వీ చెప్పారు. "ఇప్పటికే ఎంతో శ్రమించి తయారుచేసిన స్మార్ట్‌ఫోన్ వంటి ఈ--వేస్ట్‌లో ఎంతో విలువైన ఖనిజాలుంటాయి. వాటిపై భారత్ ఇప్పటిదాకా సరైన దృష్టి సారించలేదు" అని ఈ--వేస్ట్ మేనేజ్‌మెంట్, లిథియం--



అయాన్ బ్యాటరీ కంపెనీ అట్టెరో సహ వ్యవస్థాపకుడు నితిన్ గుప్తా చెప్పారు. యుద్ధ విమానాలు అత్యంత తేలిగ్గా, అత్యంత దృఢంగా ఉండటానికి నియోడైమియం వంటి ఈ మూలకాలే కారణం. వాటిలో ఇంధనం ప్రవాహాలు, రెక్కల కదలికలు, కాక్‌పిట్‌కు కరెంటు సరఫరా చేసే జనరేటర్లను పర్యవేక్షించే సెన్సార్లకు అవే శక్తినందిస్తాయి. "భారత్ ప్రస్తుతం ఈ--వేస్ట్‌ను విదేశాలకు అనవసరంగా ఎగుమతి చేస్తోంది. అలాగాక భారత్‌లోనే భారీగా శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా ఈ--వేస్ట్‌లోని భూ అయస్కాంత మూలకాలను సంగ్రహించి యుద్ధ విమానాల తయారీకి సదీ?వనియోగం చేసుకోవచ్చు. అత్యంత అరుదైన ఖనిజాల కోసం చైనా వంటి ప్రత్యర్థి దేశాలపై ఆధారపడే దురవస్థ తొలగుతుంది" అని ముంబై కేంద్రంగా పనిచేసే శుద్ధ సాంకేతిక సంస్థ 'లీకో' సీఈవో గౌరవ్ దోల్వానీ అన్నారు.

# మనోవేదనను 'మెషీన్' చెప్పేస్తుంది

**వాయిస్ శాంపిల్స్‌ను చిటికెలో విశ్లేషించి ముందే అప్రమత్తం చేస్తున్న మెషీన్ లెర్నింగ్ మోడల్స్**

**తొలిదశలోనే మనోవ్యాధి లక్షణాలను పసిగట్టడంలో దోహదపడుతున్న సాంకేతికత**

**తాజా ప్రయోగాల్లో 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో ఫలితాలు**

**ఢిల్లీ ఎయిమ్స్ చేపట్టినపరిశోధనలో 78 శాతం కచ్చితత్వం నమోదు**



ఒకరు చెబుతున్నది నిజమో లేక అబద్ధమో లై డిటెక్టర్ టెస్ట్ చిటికెలో చెప్పేస్తుంది. నాడీ స్పందనలు, బీపీలో హెచ్చుతగ్గులు, శ్వాస తీసుకోవడంలో మార్పులను విశ్లేషించి ఆయా అంశాలను నిర్ధారిస్తుంది. అదే తరహాలో డిప్రెషన్‌ను కేవలం ఒక్క వాయిస్ శాంపిల్‌తో మెషీన్ లెర్నింగ్ చాలా వరకు కచ్చితత్వంతో తొలిదశలోనే గుర్తిస్తోంది! ఈ మేరకు సాగిన అధ్యయనాల్లో ఈ విషయం వెల్లడైంది. సంప్రదాయ చికిత్సా పద్ధతుల్లో డిప్రెషన్‌ను నిర్ధారించేందుకు వైద్యులు రోగులను కొన్ని ప్రశ్నలడిగి వారి భావోద్వేగ పరిస్థితులను అంచనా వేస్తుంటారు. అయితే ఈ పద్ధతిలో బాధితులు వారంతట వారుగా ముందుకొస్తే తప్ప వైద్య సాయం చేసేందుకు వీలు ఉండదు. దీనివల్ల చాలా సందర్భాల్లో బాధితులకు వైద్య సహాయం ఆలస్యం అవుతోంది. కానీ శాస్త్రవేత్తలు ఈ సమస్యను అధిగమించేందుకు ఏఐ సాంకేతికతను తెరపైకి తెచ్చారు. కుంగుబాటుకు గురైన వారి స్వరంలో హెచ్చుతగ్గులను మెషీన్ లెర్నింగ్ అల్గోరిథంల సాయంతో విశ్లేషిస్తున్నారు. కేవలం వాట్సాప్ ఆడియో ఫైల్స్‌ను విశ్లేషించడం ద్వారా డిప్రెషన్ బాధితుల లక్షణాలను 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో మెషీన్ లెర్నింగ్ టూల్స్ గుర్తిస్తున్నట్లు ప్రయోగాత్మకంగా నిరూపిస్తున్నారు. 25--30 సెకన్ల ఆడియో ఫైల్‌లోని స్వరంలో హెచ్చుతగ్గులు, వాల్యూమ్, స్పీచ్ రేట్ వంటి శబ్ద లక్షణాలను విశ్లేషించడం ద్వారా ఆయా వ్యక్తుల మనోవ్యథను మెషీన్ లెర్నింగ్ మోడల్స్ గుర్తిస్తున్నట్లు చెబుతున్నారు.

### ఎయిమ్స్‌పరిశోధన ఇలా...

డిప్రెషన్‌ను ముందుగానే గుర్తించడానికి స్పీచ్ అనాలిసిస్ ఒక ఆచరణాత్మక సాధనంగా ఉంటుందా అనే అంశాన్ని పరిశీలించేందుకు ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) పరిశోధన నిర్వహించింది. ఇందులో భాగంగా పరిశోధకులు 423 మంది వాలంటీర్ల నుంచి (ప్రధానంగా 18--25 సంవత్సరాల ఏళ్ల వారు) సంతోషం, బాధలో ఉన్నప్పుడు మాట్లాడిన స్వర నమూనాలను సేకరించి విశ్లేషించారు. ఈ ప్రయోగంలో పాల్గొన్న వాలంటీర్లు వారి క్లినికల్ మానసిక ఆరోగ్య స్థితిని నిర్ధారించుకోవడానికి ప్రామాణిక మానసిక పరీక్షలను కూడా చేయించుకున్నారు. ఈ అధ్యయనంలో వారి స్వరం, స్వర స్థాయి, స్వర శక్తితో సహా వాక్పటిమ, ఉచ్ఛారణ, ఇతర గుర్తులపై పరిశోధకులు దృష్టి సారించారు. దీనిప్రకారం నిరాశతో మాట్లాడిన సందర్భాల్లో వాక్పటిమ, భావోద్వేగ స్వరం, తక్కువ స్వర స్థాయిలను గమనించారు. అలాగే వాయిస్ విశ్లేషణను క్లినికల్ డేటాతో పోల్చినప్పుడు నమూనా నాణ్యతను బట్టి మెషీన్ లెర్నింగ్ మోడల్స్‌దాదాపు 60 శాతం నుంచి 78 శాతం కచ్చితత్వంతో నిస్పృహ లక్షణాలను సరిగ్గా అంచనా వేశాయని గుర్తించారు.

### వాయిస్ నోట్స్ ద్వారా...

పీఎల్‌వోఎస్ మెంటల్ హెల్త్‌లో ప్రచురితమైన మరో నివేదిక ప్రకారం బ్రెజిల్‌కు చెందిన మానసిక వైద్య పరిశోధకుడు విక్టర్ ఒటాని నేతృత్వంలోని పరిశోధకులు... డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలు ఉన్న, అవి లేని వ్యక్తులను వేరు చేయడంలో మెషీన్ లెర్నింగ్ మోడళ్లు సహాయపడతాయా అని పరీక్షించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారి నుంచి స్వల్ప వ్యవధిగల వాట్సాప్ వాయిస్ సందేశాలను రికార్డ్ చేశారు. ఆ ఆడియో క్లిప్‌ల నుంచి సేకరించిన శబ్ద లక్షణాలపై ఏడు వేర్వేరు మెషీన్ లెర్నింగ్ నమూనాలు, ప్రామాణిక క్లినికల్ ఇంటర్వ్యూలను ఉపయోగించి కుంగుబాటును నిర్ధారించారు. దీని ప్రకారం ఏఐ నమూనాలు మహిళల్లో 91.67 శాతం వరకు, పురుషులలో 80 శాతం వరకు కచ్చితత్వంతో కుంగుబాటును గుర్తించాయి.

### ఇతర ప్రపంచ అధ్యయనాలు ఏమి చెబుతున్నాయి...

ది యానల్స్ ఆఫ్ ఫ్యామిలీ మెడిసిన్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం మాటలు, స్పందనల్లోని నిరాశను గుర్తించడానికి ఏఐ--ఆధారిత వాయిస్ బయోమార్కర్ సాధనాన్ని మూల్యాంకనం చేసింది. మెషీన్ లెర్నింగ్ సాధనం 70 శాతం కంటే ఎక్కువ కేసుల్లో ఆడియో ఫైల్‌ను సమర్పించిన 25 సెకన్లలోనే మోస్తరు నుంచి తీవ్ర నిరాశలో ఉన్న బాధితుల స్వరాలను గుర్తించింది. యూఎస్, కెనడాలోని దాదాపు 15,000 మంది వయోజనుల నుంచి సేకరించిన వాయిస్ రికార్డింగ్‌లను పరిశోధకులు విశ్లేషించి అల్గోరిథం ఇచ్చిన ఫలితాలను ప్రామాణిక డిప్రెషన్ ప్రశ్నపత్రాలతో పోల్చినప్పుడు ఈ మేరకు ఫలితాలు వచ్చాయి. అయితే ఈ విధానం క్లినికల్ డయాగ్నోసిస్‌కు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని పరిశోధకులు స్పష్టం చేశారు.

# వందలసార్లు చార్జ్ చేసినా... అస్సలు తగ్గని సామర్థ్యం!

**జింక్ అయాన్ బ్యాటరీ ఆవిష్కరణ**

**నీటి ఆధారిత మూలకాలతో తయారీ**



మనం ప్రస్తుతం వాడుతున్న బ్యాటరీలన్నీ మండే స్వభావమున్న రసాయనాలతో తయారు చేసినవే. వాటికి పూర్తి భిన్నంగా నీటి ఆధారిత అణువులతో రూపొందిన వినూత్న జింక్ అయాన్ బ్యాటరీని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మెటీరియల్స్ (సీఈఎన్ఎస్) పరిశోధకులు అభివృద్ధి చేశారు. దీంతో పునరుద్పాతక ఇంధన నిల్వ మరింత భద్రంగా, చవగ్గా, విశ్వసనీయంగా మారనుంది. ఈ విధానంలో తయారైన జింక్ అయాన్ బ్యాటరీని 500 సార్లు చార్జ్ చేసి వాడాక కూడా అచ్చం కొత్తదాని మాదిరిగా ఏకంగా 98 శాతం సామర్థ్యంతో పని చేస్తోందని పరిశోధకులు వెల్లడించారు! సౌర ఫలకాలు, విండ్ టర్బైన్ల నుంచి తయారైన విద్యుత్‌ను నిల్వచేసేందుకు దోహదపడే జింక్ భూమిపై చవగ్గా, సులభంగా, విస్తారంగా లభిస్తుంది. బ్యాటరీలో జింక్ ఒకవైపు పొరగా పనికొస్తుంది. మరోవైపు క్యాథోడ్‌గా ఏ మూలకాన్ని వాడాలనేది ఇన్నాళ్లూ సమస్యగానే మిగిలిపోయింది. ఈ సవాలుకు మాలిబ్డినం డైసలై?పడ్‌తో సీఈఎన్ఎస్ శాస్త్రవేత్తలు పరిష్కారం చూపారు. మాలిబ్డినం, సల్ఫర్‌లతో దాన్ని తయారుచేశారు. సల్ఫర్ నుంచి అత్యంత పల్చటి పొరలను అభివృద్ధి చేశారు. అవి శక్తిని నిల్వ చేసుకోవడమే గాక నిరంతరాయంగా సరఫరా కూడా చేయగలవని నిరూపించారు. నియంత్రిత వేడి వ్యవస్థ విధానం ద్వారా దీన్ని సుసాధ్యంచేశారు. దీంతో బ్యాటరీని చార్జ్ చేసినప్పుడు శక్తి సులభంగా లోపలికి వెళ్లడమే గాక అంతే సులభంగా డిశ్చార్జ్ అవుతోంది. భద్రమైన, అత్యంత సుస్థిరమైన ఆపరేటింగ్ పరిమితి అయిన 0.2--1.3 ఓల్ట్ స్థాయిని శాస్త్రవేత్తలు సాధించారు. తద్వారా బ్యాటరీ పాడవకుండా వందలసార్లు చార్జ్ చేసుకుని వాడుకోవచ్చు. చార్జింగ్ అనంతరం వాడే క్రమంలో కేవలం 0.3 శాతం శక్తి మాత్రమే వృథాగా పోతోంది. మిగతాదంతా బ్యాటరీలోనే నిల్వ ఉంటోంది. ఇలా 99.7 శాతం 'కౌలంబిక్ ఎఫీషియెన్సీ' సాధించడం విశేషం. ఈ కాయిన్--సెల్ నమూనా బ్యాటరీని ఎల్‌సీడీ టైమర్‌కు చార్జింగ్ పెట్టడం ద్వారా వాణిజ్య స్థాయిలో విజయవంతంగా పరీక్షించారు. ఈ పరిశోధన వివరాలు అమెరికా కెమికల్ సొసైటీ 'ఎనర్జీ అండ్ ఫ్యూయల్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

# ముచ్చటైన మరో మూడు పక్షులు







**పసుపు చెంప పిట్ట , పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట , లీసెర్ విజిలింగ్ డక్ బేబీ శేషాచల అడవుల్లో గుర్తించిన గరుడ అట్లాస్ బృందం తిరుపతి ప్రాంతంలో ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు**

తిరుపతి సిటీ: తిరుపతి శేషాచల అడవుల్లో తిరుపతి నేచర్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో మరో మూడు అరుదైన పక్షి జాతుల్ని గుర్తించినట్టు గరుడ అట్లాస్ బృందం ఆదివారం వెల్లడించింది. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐజర్) బృందంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది పరిశోధకులు పక్షిజాతుల గణన, వాటి వైవిధ్యం, మనుగడ, జీవన విధానంపై ప్రత్యేక సర్వే చేపట్టారు. 2022లో ఏర్పడిన తిరుపతి బర్డ్ అట్లాస్ ఇటీవల గరుడ అట్లాస్‌గా పేరు మార్చుకుని తిరుపతి పరిసర ప్రాంతాల్లోనూ, శేషాచల అడవుల్లోనూ సంచరించే పక్షిజాతుల డేటాను సేకరించేందుకు శ్రీకారం చుట్టింది. విడతల వారీగా అటవీ ప్రాంతాలలో సర్వే చేపట్టి అరుదైన పక్షి జాతులను గరుడ అట్లాస్ బృందాలు కెమెరాల్లో బంధిస్తున్నాయి. తిరుపతి ప్రాంతంలో తొలిసారిగా పసుపు చెంప పిట్ట (ఇండియన్ ఎల్లో టిట్) అనే అరుదైన పక్షిని కనిపెట్టామని గరుడ అట్లాస్ ప్రతినిధులు చెప్పారు. వీటితో పాటు పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట (ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్), లీసెర్ విజిలింగ్ డక్ బేబీ వంటి అరుదైన పక్షిజాతులు తిరుపతి ప్రాంతంలో ఉండటం విశేషమన్నారు. కొండలపై నివసించే రాప్టర్ ఐన్ షాహీన్ ఫాల్కన్ పక్షులు సైతం తిరుమల ఘాట్ రోడ్డులో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమని తెలిపారు.

ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు

మానవ సమాజంతో పక్షిజాతుల అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు ఐజర్ బృందంలో పరిశోధకుడైన హరీష్ పేర్కొన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తమ బృందాలు ఇప్పటివరకు తిరుపతి పరిసర ప్రాంతాల్లో 55 వేల పక్షుల గమనాలను పరిశీలించాయని చెప్పారు. ఇందులో 274 పక్షిజాతులు ప్రకృతిలో మమేకమై ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 5 ఎడిషన్లలో పక్షి జాతుల డేటాను సేకరించామని, వాటిని పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేశామని తెలిపారు. ఆయన వెంట పుష్యామిత్ర, టీఎన్ఎస్ ప్రతినిధి పి రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

# దమ్ముంది.. దన్ను కావాలి

**ఇప్పటికైతే మనది 10వ స్థానం**

**ఏఐ మేధోనిధి.. ఇండియా!**

**మెరికలున్నా సదుపాయాల్లేవు**

**నైపుణ్యం ఒక్కటే సరిపోదు**

**సూపర్ కంప్యూటర్‌లు... భారీ పెట్టుబడులు అవసరం**

**ఏఐ సదస్సు చూపిన 'ఇంపాక్ట్'**



ఢిల్లీలో ఐదు రోజుల ఐఏ ఇంపాక్ట్ సదస్సు ఇటీవలే ముగిసింది. ఇండియా ఈ సదస్సును మొదటిసారి నిర్వహించింది. ప్రపంచ దేశాల నాయకులు ఇందులో పాల్గొన్నారు. కొత్త ఆవిష్కరణలపై అంతా దృష్టి పెట్టారు. ఇండియాకైతే ఇది ఒక కీలకమైన సందర్భం. మన ఏఐ వ్యవస్థలో ఉన్న బలాలు, పూరించుకోవలసిన లోట్లను ఈ సదస్సు స్పష్టం చేసింది.

### నిపుణుల సంఖ్యలో రెండో స్థానం

ఏఐ రంగంలో మెరికలు ఉన్న దేశంగా ఇండియా పేరు పొందింది. కానీ మౌలిక సదుపాయాల విషయంలో వెనుకబడి ఉంది. 2024 'టార్టాయిస్ గ్లోబల్ ఏఐ ఇండెక్స్' ప్రకారం, ఏఐ సామర్థ్యంలో ఇండియా ప్రపంచంలో 10వ స్థానంలో ఉంది. ఏఐ నిపుణుల సంఖ్యలో మాత్రం 2వ స్థానంలో నిలిచింది.

### సౌకర్యాలలో 68వ స్థానం

ఏఐ ఆపరేషన్స్‌లో ఇండియా 3వ స్థానంతో మంచి ప్రతిభ కనబరిచింది. అయితే కంప్యూటింగ్ పవర్, ఇతర సౌకర్యాల విషయంలో 68వ స్థానంలో ఉంది. ఈ కారణంగా అమెరికా, చైనాతో పోటీ పడటం భారత్‌కు కష్టం కావచ్చన్న అభిప్రాయం ఏఐ పరిశ్రమంలో వ్యక్తం అవుతోంది.

### ఉన్నది కొన్నే సూపర్ కంప్యూటర్‌లు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత శక్తివంతమైన 500 సూపర్ కంప్యూటర్లలో ఇండియా వాటా కేవలం 1 శాతం మాత్రమే. అంటే, ఏఐకి కావలసిన కంప్యూటింగ్ సామర్థ్యం మన దగ్గర చాలా తక్కువగా ఉంది. అమెరికా ఈ విషయంలో చాలా ముందుంది. ప్రపంచంలోని మొత్తం సూపర్ కంప్యూటర్లలో 35 శాతం సిస్టమ్‌లు, దాదాపు 48 శాతం కంప్యూటింగ్ సామర్థ్యం అమెరికా దగ్గరే ఉంది.

### ట్రైనింగ్ డేటాలో 3 శాతం వాటా

ఏఐ ట్రైనింగ్ డేటా రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడులలో భారతదేశం వాటా కేవలం 3 శాతం మాత్రమే. అంటే, మన దేశానికి చాలా తక్కువ పెట్టుబడులు అందుతున్నాయి. ఈ విషయంలో అమెరికా 56 శాతంతో అందరికంటే ముందుంది. ఆ తర్వాత చైనా 17 శాతంతో, ఐరోపా సమాఖ్య దేశాలు 15 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### ప్రపంచాన్ని శాసించగలమా?

మన దగ్గర అద్భుతమైన తెలివితేటలు కలిగిన నిపుణులు ఉన్నారు. కానీ, ఆ తెలివితేటలకు తగ్గట్టుగా శక్తివంతమైన కంప్యూటర్లు, భారీ పెట్టుబడులు తోడవాల్సి ఉంది. అమెరికా, చైనా వంటి దేశాలతో పోటీ పడాలంటే, కేవలం సాఫ్ట్‌వేర్ నైపుణ్యం మాత్రమే సరిపోదు; సొంతంగా డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లను పెంచుకోవాలి. అప్పుడే ఇండియా ఏఐ ప్రపంచాన్ని శాసించ గలుగుతుంది.

**హెచ్.పి.సి. సిస్టమ్ : హై పెర్ఫార్మింగ్ కంప్యూటింగ్ (యంత్ర సామర్థ్యం)**

**హెచ్.పి.సి. కెపాసిటీ : హై పెర్ఫార్మింగ్ కెపాసిటీ (శక్తి సామర్థ్యం)**

**హెచ్.ఐ.సి.: హై ఇన్‌కం కంట్రీస్; యు.ఎం.ఐ.సి.: అప్పర్ మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

**ఎల్.ఎం.ఐ. సి. : లోయర్--మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .